# యాకోబు పత్రిక

మొదటి పాఠం

## యాకోబు పత్రిక యొక్క పరిచయం

Manuscript

thirdmill

Biblical Education. For the World. For Free.

© 2021 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బివిల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుండి వ్రాతపూర్వకమైన అనుమతి పొందకుండా పునఃసమీలలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహా పునఃర్ముద్రింపకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపించబడిన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ఒక లాభాపేక్షలేని ఇవాంజెలికల్ క్రైస్తవ పరిచర్యగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను అందించుటకు ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

ప్రపంచవ్యాప్తముగా పరిచర్య కొరకు తగిన తర్ఫీదులేని కొన్ని వందల వేల మంది క్రైస్తవ నాయకులకు ఉచిత క్రైస్తవ విద్యను అందించుట మా లక్ష్యమైయున్నది. ఆంగ్లము, అరబిక్, మాండరిన్, రష్యన్, మరియు స్పానిష్ భాషలలో సాటిలేని మల్టీమీడియా సెమినారిని సిద్ధపరచి, విశ్వవ్యాప్తముగా పంచిపెట్టుట ద్వారా మేము ఈ లక్ష్యమును చేధించుచున్నాము. మా పరిచర్య భాగస్వాముల ద్వారా మా పాఠ్యాంశములు ఒక డజను కంటే ఎక్కువ భాషలలో ప్రస్తుతము అనువదించబడుచున్నాయి. ఈ పాఠ్యాంశములలో చిత్రములతో కూడిన వీడియోలు, ముద్రించబడిన ఉపదేశములు, మరియు ఇంటర్నెట్ వనరులు ఉన్నాయి. పాటశాలలు, సమూహములు, మరియు వ్యక్తులు ఆన్లైన్ లో మరియు అధ్యయనము చేయు సమాజములలో ఉపయోగించుటకు అనుగుణంగా ఇవి రూపొందించబడినవి.

అనేక సంవత్సరాలుగా, అవార్డులు సంపాదించిన అత్యుత్తమమైన విషయములు మరియు నాణ్యతగల మల్టీమీడియా పాఠములను ఉత్పత్తి చేయుటకు తగుమాత్రపు ఖర్చుతో కూడిన పద్ధతిని మేము అభివృద్ధి చేశాము. మా రచయితలు మరియు సంపాదకులు వేదాంతవిద్యలో తర్ఫీదు పొందిన విద్యావేత్తలు, మా అనువాదకులు వేదాంత ప్రావీణ్యతకలిగి తాము అనువదించు భాషలలో మాతృభాషా నైపుణ్యత కలిగియున్నవారు, మరియు మా పాఠములు లోకవ్యాప్తముగా అనేక సెమినారీలలో బోధించు వందలమంది గౌరవనీయులైన అధ్యాపకులు మరియు కాపరుల యొక్క మెళకువలను కలిగియున్నాయి. ఇంతేగాక, మా గ్రాఫిక్ డిజైనర్లు, ఉదాహరణలను ఇచ్చువారు, మరియు ప్రొడ్యుసర్లు అద్భుతమైన పరికరములను మరియు టెక్నిక్లను ఉపయోగించి ఉన్నతమైన ప్రమాణములతో పనిచేస్తారు.

మా డిస్ట్రిబ్యూషన్ లక్ష్యములను చేధించుటకు, సంఘములతో, సెమినారీలతో, బైబిల్ కళాశాలలతో, మిషనరీలతో, క్రైస్తవ బ్రాడ్కాస్టర్లతో, శాటిలైట్ టెలివిజన్ వారితో, మరియు ఇతర సంస్థలతో థర్డ్ మిలీనియం వ్యూహాత్మక భాగస్వామ్యములను కలిగియున్నది. ఈ భాగస్వామ్యములు ఇప్పటికే లెక్కలేనన్ని వీడియో పాఠములను స్థానిక నయాకులు, కాపరులు, మరియు సెమినరీ విద్యార్థులకు పంచుటకు

కారణమైయ్యాయి. మా వెబ్సైటులు కూడా డిస్ట్రిబ్యూషన్ కు మాధ్యమాలుగా ఉండి, మా పాఠములతో పాటుగా సహాయకరముగా ఉండుటకు అదనపు వనరులను కూడా అందించుచున్నవి. ఉదాహరణకు, మీ సొంత అధ్యయన సమాజమును ఆరంభించుటను గూర్చిన వనరులు.

థర్డ్ మిలీనియం IRS 501(c)(3) కార్పోరేషన్ గా గుర్తింపుపొందినది. మేము సంఘములు, సంస్థలు, వ్యాపారములు, మరియు ప్రజలు వ్యక్తిగతంగా ఇచ్చు టాక్స్-మినహాయింపైన కానుకల మీద ఆధారపడి పనిచేస్తాము. మా పరిచర్యలను గూర్చి అదనపు సమాచారము కొరకు మరియు మీరు మాతో కలసి పరిచర్య చేయు మార్గములను తెలుసుకొనుటకు, ఈ వెబ్సైటును దర్శించండి http://thirdmill.org.

# విషయ సూచిక


ఉపోద్ఘాతం ..... 1

నేపథ్యము ..... 1

కర్తృత్వము ..... 2

సాంప్రదాయిక దృక్పథము ..... 2

వ్యక్తిగత చరిత్ర ..... 5

వాస్తవిక శ్రోతలు ..... 6

సందర్భము ..... 8

స్థలము ..... 8

తేదీ ..... 9

ఉద్దేశ్యము ..... 10

నిర్మాణము & విషయములు ..... 12

అభివాదము (1:1) ..... 16

జ్ఞానము మరియు ఆనందము (1:2-18) ..... 16

జ్ఞానము మరియు విధేయత (1:19-2:26) ..... 17

క్రియలు (1:19-27) ..... 17

పక్షపాతము (2:1-13) ..... 19

విశ్వాసము (2:14-26) ..... 21

జ్ఞానము మరియు సమాధానము (3:1-4:12) ..... 22

నాలుక (3:1-12) ..... 22

రెండు రకముల జ్ఞానము (3:13-18) ..... 23

అంతర్గత కలహము (4:1-2) ..... 24

జ్ఞానము మరియు భవిష్యత్తు (4:13-5:12) ..... 24

ప్రణాళికలు రూపించుట (4:13-17) ..... 25

ఐశ్వర్యమును కూడబెట్టుకొనుట (5:1-6) ..... 25

సహనముతో వేచియుండుట (5:7-12) ..... 26

జ్ఞానము మరియు ప్రార్థన (5:13-18) ..... 27

ముగింపు బోధన (5:19-20) ..... 27

ముగింపు ..... 28




వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# యాకోబు పత్రిక

మొదటి పాఠం

యాకోబు పత్రిక యొక్క పరిచయం

## ఉపోద్ఘాతం

ఒక తోబుట్టువుతో లేక స్నేహితునితో పెరిగిన విషయమును ఒకసారి ఊహించుకోండి. మీరు కలిసి ఆడుకుంటారు, కలిసి నేర్చుకుంటారు మరియు కలిసి పెద్దవారవుతారు. మీ జీవితములో ఎక్కువ శాతం, ఈ వ్యక్తి మీ ప్రక్కనే పెరిగాడు, కాని ఒక రోజున ఆ స్నేహితుడు లేక తోబుట్టువు, నన్ను దేవుడు "ఎన్నుకున్నాడు" అని దావా చేస్తాడు. అవును, యేసు సహోదరుడైన యాకోబు విషయములో ఇది ఒక ఊహాత్మకమైన సందర్భము కాదు. తన యౌవ్వన కాలములో, యేసు రక్షకుడు అను విషయమును అతడు సందేహించాడు. అయితే తన జీవితములో తరువాత, అతడు యేసు అనుచరుడు మాత్రమే కాలేదు; అతడు యెరూషలేములో ఉన్న సంఘమునకు నాయకుడైయ్యాడు మరియు క్రొత్త నిబంధనలో అతని పేరు గల ఒక పుస్తకమును కూడా వ్రాశాడు.

*యాకోబు పత్రికను* గూర్చిన మన పాఠ్యక్రమములో ఇది మొదటి పాఠం, మరియు ఈ పాఠమునకు "యాకోబు పత్రిక యొక్క పరిచయం" అను శీర్షికనిచ్చాము. ఈ పాఠంలో, క్రొత్త నిబంధనలోని ఈ భాగము యొక్క నమ్మకమైన వ్యాఖ్యానమును అన్వేషించుటలో మనకు సహాయపడు అనేక పరిచయ విషయములను మనము చూద్దాము.

"యాకోబు పత్రిక యొక్క పరిచయం"ను మనము రెండు మార్గములలో చూద్దాము. మొదటిగా, ఈ పుస్తకము యొక్క నేపథ్యమును మనము చూద్దాము. మరియు రెండవదిగా, దీని యొక్క నిర్మాణము మరియు విషయములను మనము పరీక్షిద్దాము. యాకోబు పత్రిక యొక్క నేపథ్యముతో ఆరంభిద్దాము.

## నేపథ్యము

ఏ బైబిలు పుస్తకమైనా, దాని నేపథ్యమును వీలైనంత ఎక్కువగా అర్థము చేసుకొనుట చాలా ప్రాముఖ్యమైయున్నది. బైబిలులోని పలు పుస్తకములను కొన్ని విశేషమైన ఉద్దేశ్యములు మరియు ఆలోచనలు కలిగిన ప్రజలు నిజమైన చారిత్రిక సందర్భములలో వ్రాశారు. కాబట్టి, ఇలాంటి నేపథ్య సంబంధమైన విషయములను అధ్యయనం చేయుట పుస్తకములను అర్థము చేసుకొనుటలో మనకు సహాయపడతాయి. యాకోబు పత్రికకు సంబంధించిన నేపథ్యములను మరియు ఉద్దేశ్యములను మనము పరిగణించినప్పుడు, ఈ పత్రిక మొదటిగా వ్రాయబడినప్పుడు దాని యొక్క అర్థము ఏమిటో తెలుసుకొనుటకు మనలను మరి ఉత్తమముగా సిద్ధపరుస్తుంది. మరియు యాకోబు యొక్క మాటలను మన జీవితములకు మరింత ప్రభావవంతముగా మనము అనువర్తించుకోవచ్చు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

యాకోబు పత్రిక యొక్క నేపథ్యమును అర్థము చేసుకొనుటకు, ముందుగా పత్రిక యొక్క కర్తృత్వమును చూద్దాము. తరువాత వాస్తవిక శ్రోతలను చూద్దాము. మరియు చివరిగా, యాకోబు పత్రిక వ్రాయబడిన సందర్భమును పరీక్షించుదాము. యాకోబు పత్రిక యొక్క కర్తృత్వముతో ఆరంభిద్దాము.

## కర్తృత్వము

లేఖనములను పరిశుద్ధాత్మ ప్రేరేపించాడు అని మనము యెరిగియున్నప్పటికీ, యాకోబు వలె బైబిలులోని అనేక పుస్తకములు మానవ రచయితల ద్వారా గుర్తించబడతాయి. బైబిలు రచయితలను గూర్చి మనకు ఎంత ఎక్కువగా తెలిస్తే, వారు వ్రాసిన విషయములను అర్థము చేసుకొనుటకు మరియు వ్యాఖ్యానించుటకు అంత ఎక్కువగా మనము సిద్ధపడతాము. కాబట్టి, ఈ కారణము చేత, యాకోబు పత్రిక యొక్క రచయితను గూర్చి మనము వీలైనంత ఎక్కువగా నేర్చుకోవాలి.

యాకోబు పత్రిక యొక్క కర్తృత్వమును పరీక్షించుటకు, మనము రెండు అంశములను చూద్దాము. మొదటిగా, యేసు యొక్క తమ్ముడు అయిన యాకోబు ఈ పత్రికను వ్రాశాడు అను సాంప్రదాయిక దృక్పథమును చూద్దాము. రెండవదిగా, రచయిత యొక్క వ్యక్తిగత చరిత్రను పరిశీలిద్దాము. ఈ విషయముపై సాంప్రదాయిక దృక్పథమును చూస్తూ ఆరంభిద్దాము.

### సాంప్రదాయిక దృక్పథము

యాకోబు 1:1లో ఒక సులువైన కథనముతో ఈ పత్రిక ఆరంభమవుతుంది:

> దేవునియొక్కయు ప్రభువైన యేసుక్రీస్తు యొక్కయు దాసుడైన యాకోబు అన్యదేశములయందు చెదిరియున్న పండ్రెండు గోత్రములవారికి శుభమని చెప్పి వ్రాయునది (యాకోబు 1:1).

ఇక్కడ మనము చూస్తునట్లు, “యాకోబు” అను పేరుగల వ్యక్తి ఈ పత్రిక యొక్క రచయిత అని ఈ పత్రిక స్పష్టముగా గుర్తిస్తుంది. అయితే ఇక్కడ ఇవ్వబడిన అభివాదము ఈ వ్యక్తి ఎవరో ఖచ్చితముగా తెలియజేయుట లేదు. యేసు యొక్క పన్నెండు మంది శిష్యులలో ఇద్దరితో సహా, క్రొత్త నిబంధనలో యాకోబు అను పేరుగల వ్యక్తులు మొత్తం ఐదుగురు ఉన్నారు. అయితే ఆదిమ సంఘములో ఇలాంటి ఒక పత్రికను వ్రాయు అధికారము ఈ ఐదుగురిలో కేవలం ఇద్దరికి మాత్రమే ఉండియుండేది.

ఈ ఇద్దరిలో మొదటివాడు, జబదయి కుమారుడును, యోహాను సహోదరుడైన యాకోబు. అయితే అపొ. 12:2 ప్రకారం, ఈ యాకోబు క్రీ.శ. 44లో హేరోదు అగ్రిప్ప I కాలములో హతసాక్షి అయ్యాడు. మనము తరువాత చూడబోవుచున్నట్లు, యాకోబు పత్రిక హేరోదు మరణము తరువాత వ్రాయబడింది అనుటకు అనేక మంచి కారణములు ఉన్నాయి. కాబట్టి, జబదయి కుమారుడైన యాకోబు ఈ పత్రిక యొక్క రచయిత అయ్యుండకపోవచ్చు. యేసు యొక్క తమ్ముడు రెండవ యాకోబు. ఇతడు కూడా యెరూషలేములో ఆదిమ సంఘము యొక్క నాయకునిగా ఉండేవాడు. ఈ యాకోబు ఇద్దరిలో ప్రముఖుడు మరియు శతాబ్దములు తరబడి వేదాంతవేత్తలు ఈ పత్రికను ఈ యాకోబుకు ఎక్కువగా ఆపాదించారు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

యేసు తమ్ముడైన యాకోబు ఈ పత్రికను వ్రాశాడు అని చెప్పు ఈ సాంప్రదాయిక దృక్పథమునకు బలమైన మద్దతు ఉన్నది. అయితే కొన్ని అభ్యంతరాలు కూడా ఉన్నాయి. ఈ అభిప్రాయమునకు ఉన్న ఆధారముతో ఆరంభిద్దాము.

మద్దతు. మొదటిగా, 1:1లో, "దేవునియొక్కయు ప్రభువైన యేసుక్రీస్తు యొక్కయు దాసుడైన" అను విషయము మినహా మరి ఏ విధమైన పరిచయమును రచయిత ఇవ్వలేదు. అతని పేరును ప్రజలు గుర్తుపడతారని మరియు ఆ పేరుకు తగినంత అధికారము ఉన్నదని అతడు ఊహించాడు. మరియు ఈ అధికారము ఆధారంగా, అతని పత్రికలో ఒకదాని వెనుక మరొక బలమైన ఆజ్ఞ ఇవ్వబడింది. యెరూషలేములోని ఆదిమ సంఘములో యేసు సహోదరుడైన యాకోబు కలిగియుండిన హోదా ఈ పరిచయ అభివాదమును అతడు వ్రాశాడనుటకు ఒక బలమైన కారణముగా ఉన్నది.

> అవును, అపొస్తలుల సంఘ దినములలో, అధికారము అనునది చాలా ప్రాముఖ్యమైనదిగా ఉండేది. యేసు క్రీస్తు అనుచరులైన ఈ నూతన సమాజముకు బోధించు మరియు వారిని నడిపించు అధికారము ఎవరికి ఉన్నది? ఆ రోజులలో పలు రచనలు వాడుకలో ఉన్నాయి, అధికారము ఉన్నదని అనేకమంది దావా చేసేవారు, యేసు పరిచర్యకు ప్రత్యక్షసాక్షులుగా ఉండుట దీనికి అత్యంత ప్రాముఖ్యమైన అర్హతలలో ఒకటిగా ఆవిర్భవించింది, అనగా ఆయన పరిచర్యను ప్రత్యక్షంగా చూసినవారికి, మరియు స్వయంగా ప్రభువుతో సమయమును గడిపినవారికి ఆదిమ సంఘములో బోధించు అధికారము న్యాయముగా ఇవ్వబడింది. ఇప్పుడు, అవును, యేసు సహోదరుడైన యాకోబు ఆయన పరిచర్యను ప్రత్యక్షంగా చూచుట మాత్రమేగాక, ఆయన జీవితమంతటికి ప్రత్యక్ష సాక్షిగా ఉన్నాడు, మరియు ఆదిమ సంఘములో యాకోబు బోధనకు మరియు యాకోబు వ్రాసిన పత్రికకు అధికారమును ఇచ్చుటలో ఇది ప్రాముఖ్యమైన పాత్రను పోషించింది.
>
> — రెవ. డా. మైఖేల్ వాకర్

రెండవదిగా, ఈ పత్రిక యొక్క కర్తృత్వమును గూర్చిన ఈ దృక్పథమును ఆదిమ సంఘము యొక్క సాక్ష్యము నిర్ధారిస్తుంది. క్రీ.శ. 96లో వ్రాయబడిన *ది ఫస్ట్ ఎపిస్టల్ ఆఫ్ క్లెమెంట్*, క్రీ.శ. 140లో వ్రాయబడిన *ది షెపర్డ్ ఆఫ్ హెర్మాస్* రెండూ యాకోబు పత్రికను సూచిస్తాయి లేక ఉద్ధరణముగా లిఖిస్తాయి. మరియు క్రీ.శ. 254లో మరణించిన ఒరిగెన్ తాను వ్రాసిన *కామెంటరీ ఆన్ ది ఎపిస్టల్ టు ది రోమన్స్* లో యాకోబు పత్రికను అనేకసార్లు ఉపయోగించాడు. ఒరిగెన్ యాకోబు పత్రికను ఉపయోగించుట మరిఎక్కువ ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది, ఎందుకంటే 4వ పుస్తకము, 8వ అధ్యాయములో, ఒరిగెన్ యాకోబు పత్రిక యొక్క రచయితను "యేసు సహోదరునిగా" గుర్తించాడు. ముందుగా తూర్పు సంఘము, తరువాత పశ్చిమ సంఘము ఈ పత్రికను యేసు సహోదరుడు వ్రాశాడని గుర్తించిన విషయము కూడా మనకు తెలుసు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఇప్పుడు, యేసు సహోదరుడైన యాకోబు ఈ పత్రిక యొక్క రచయిత అని తెలుపు సాంప్రదాయిక దృక్పథమునకు బలమైన మద్దతు ఉన్నప్పటికీ, కొన్ని అభ్యంతరాలు కూడా ఉన్నాయి.

అభ్యంతరాలు. విమర్శనాత్మక వ్యాఖ్యానకర్తలు కనీసం రెండు వికల్పములను సూచించారు. కొందరు వ్యాఖ్యానకర్తలు ఆది సంఘములో ఒక అనామకుడైన యాకోబు కొరకు వెదికారు. ఈ పత్రికను వ్రాసిన వ్యక్తి పేరు యాకోబేగాని, అతడు జబదయి కుమారుడు కాదు లేక యేసు సహోదరుడు కూడా కాదని వారంటారు. యౌవ్వన సంఘములోని ఇతర రచనలలో ఎక్కడ కూడా అతని పేరు ప్రస్తావించబడలేదు కాబట్టి, అతడు అనామకునిగా ఉన్నాడు. అయితే, ఈ సిద్ధాంతము సాధ్యము కాదు. మనము ఇంతకు ముందు గుర్తించినట్లు, పత్రిక యొక్క ఆరంభములో రచయిత ఉపయోగించిన సులువైన పరిచయం అతడు సుపరిచితమైనవాడని సూచిస్తుంది. అతనిని గూర్చి ఇంకా ఏమి వ్రాయబడియుండలేదు అనుట సాధ్యము కాదు.

విమర్శనాత్మక వ్యాఖ్యానకర్తలు ఉపయోగించిన రెండవ సిద్ధాంతము, మారుపేరు ఉపయోగం. మారుపేరు ఉపయోగించుట అనగా వ్రాయబడిన రచనలను వాస్తవిక రచయితగాక మరొకనికి ఆపాదించు ఆచారమైయున్నది. అనేక కారణముల వలన ఆదిమ శతాబ్దపు యూదుల మధ్య ఈ ఆచారము మనుగడలో ఉండేది. ఒక పుస్తకమునకు లేక పత్రికకు అధికారమును లేక విలువను ఇచ్చుటకు మారుపేరును ఉపయోగించుట ఒక ప్రాముఖ్యమైన కారణమైయుండేది. యాకోబు పత్రిక విషయములో, సంఘములో తన పత్రిక ఆమోదించబడుటకు మరియు ప్రఖ్యాతిని పొందుటకు వేరొకరు యాకోబు పేరును ఉపయోగించుకున్నారని విమర్శనాత్మక వ్యాఖ్యానకర్తలు వాదిస్తారు. ఇప్పుడు 2 థెస్స. 2:2 వంటి వాక్యభాగముల ప్రకారం, ఇట్టి ఆచారమును ఆదిమ సంఘము వారు మోసముగా భావించి దానిని ద్వేషించేవారు. కాని ఈ అభ్యంతరమునకు విమర్శనాత్మక పండితులు కనీసం మూడు వాదనలను ప్రతిపాదిస్తారు.

మొదటిగా, యేసుతో రచయిత యొక్క అనుబంధమును గూర్చి ఎలాంటి ప్రస్తావన లేదు అని వారంటారు. యేసు సహోదరుడు సంఘములకు పత్రికను వ్రాసి, తననుతాను గుర్తించుకొనుటకు తన కుటుంబ అనుబంధమును బయలుపరచకపోవుట ఊహించలేని విషయము అని వారంటారు. అయితే యూదా పత్రిక రచయిత అయిన యూదా కూడా యేసు సహోదరుడే. మరియు అతడు కూడా యేసుతో రక్త సంబంధమును తన పత్రికలో ఎక్కడా ప్రస్తావించలేదు. కాబట్టి, మారుపేరు ఉపయోగమునకు సంబంధించిన ఈ వాదన చాలా బలహీనమైనదిగా ఉన్నది.

రెండవదిగా, యాకోబు పాలస్తీనాకు చెందిన యూదుడైయున్నాడు, కాని ఈ పుస్తకము యొక్క రచయితకు గ్రీకుల సంస్కృతి తెలుసు అను రుజువును ఈ పత్రిక ఇస్తుంది కాబట్టి దీనికి మారుపేరు ఉపయోగించబడింది అని కొందరు విమర్శనాత్మక పండితులు వాదిస్తారు. యాకోబు పత్రిక రచయితకు గ్రీకు సంస్కృతిని గూర్చి కొంత అవగాహన ఉన్న మాట వాస్తవమే. ఉదాహరణకు, యాకోబు 3:6లో, "ప్రకృతి చక్రము" అను మాటను అతడు ఉపయోగిస్తాడు. ఈ మాటను గ్రీకు తత్త్వవాదము మరియు మతములో ఎక్కువగా ఉపయోగించేవారు. అయితే యాకోబు పత్రిక వ్రాయబడిన కాలములో, పాలస్తీనాలో ఉన్న అనేకమంది విద్యనభ్యసించిన యూదులకు గ్రీకు తత్త్వవాదము మరియు మతమును గూర్చి మంచి జ్ఞానము ఉండేది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అంతేగాక, యాకోబు యొక్క గ్రీకు భాష క్రొత్త నిబంధనలోని ఇతర భాగములలో ఉన్న గ్రీకు భాష కంటే కఠినమైనదిగా ఉన్నప్పటికీ, క్రొత్త నిబంధన అంతటిలో మాత్రం ఇది అత్యంత కఠినమైనది కాదు. వాస్తవానికి, ఈ పుస్తకము *టెస్టమెంట్స్ ఆఫ్ ది ట్వెల్వ్ పెట్రియార్క్స్* మరియు ఆ దినములలోని ఇతర గ్రీకు యూదా రచనలను పోలినదిగా ఉన్నది.

మారుపేరునకు మూడవ వాదన, అపొస్తలుల కార్యములు మరియు గలతీ పత్రికలో ఇవ్వబడిన యాకోబు యొక్క వేదాంతశాస్త్ర దృక్పథముతో ఉన్న అస్థిరత్వములను ఎత్తి చూపుతుంది. యాకోబు పత్రికలో వ్యక్తపరచిన కొన్ని అభిప్రాయములు ఇతర క్రొత్త నిబంధన పుస్తకములలో యాకోబుకు ఆపాదించబడిన వేదాంతశాస్త్ర దృక్పథములతో పొంతన లేకుండా ఉన్నాయని ఈ అభిప్రాయము సూచిస్తుంది. ఉదాహరణకు, విమర్శనాత్మక వ్యాఖ్యానకర్తలు అపొ. 21:17-25 మరియు గలతీ. 2:12 వంటి వాక్యభాగములను ఎత్తి చూపుతారు. ధర్మశాస్త్రము పట్ల సాంప్రదాయిక యూదా-క్రైస్తవ అభిప్రాయమునకు యాకోబు ప్రతినిధిగా ఉన్నాడని ఈ వచనములు సెలవిచ్చుచున్నాయని వారు వాదిస్తారు. అయితే యాకోబు 1:25 మరియు యాకోబు 2:12లో, ధర్మశాస్త్రమును "స్వాతంత్ర్యమునిచ్చు నియమము" అని పిలుస్తూ రచయిత కొంత సౌమ్యమైన అభిప్రాయమును తీసుకున్నట్లు అనిపిస్తుంది.

అయితే ఈ వ్యత్యాసములు విమర్శనాత్మక పండితులు చూపునంత పెద్దవి కాదు. దగ్గరగా విశ్లేషించినట్లయితే, అపొస్తలుల కార్యములు మరియు గలతీ పత్రికలోని వచనములు తీవ్రమైన యూదా-క్రైస్తవ దృష్టికోణమును వ్యక్తపరచవు. అపొస్తలుల కార్యములు మరియు గలతీ పత్రికలో ధర్మశాస్త్రమును గూర్చి యాకోబు కలిగియున్న అభిప్రాయము, యాకోబు పత్రికలో ఉన్న వేదాంతశాస్త్రముతో సరియైన పొంతన కలిగేయున్నది.

ఇక్కడ మనము చూస్తునట్లు, యేసు సహోదరుడైన యాకోబు ఈ పుస్తకము యొక్క రచయిత కాదని ఇక్కడ చేయబడిన వాదనలు చాలా బలహీనముగా ఉన్నాయి. యాకోబు గ్రంథకర్తృత్వమును సమర్థించు వాదనలు మరింత బలమైనవిగా ఉన్నాయి. ఈ కారణము చేత, యేసు సహోదరుడైన యాకోబు, తన పేరు కలిగియున్న పత్రికకు రచయితగా ఉన్నాడని అనేకమంది ఇవాంజెలికల్ పండితులు నమ్ముతారు.

సాంప్రదాయిక దృక్పథమును చూచుట ద్వారా యాకోబు పత్రిక యొక్క కర్తృత్వమును మనము పరిగణించాము. ఇప్పుడు, యాకోబు యొక్క వ్యక్తిగత చరిత్రను మరింత దగ్గరగా చూద్దాము.

### వ్యక్తిగత చరిత్ర

యాకోబు మరియ కుమారులలో ఒకడని మరియు యేసు యొక్క సహోదరులలో ఒకడని మత్తయి 13:55 గుర్తిస్తుంది. యాకోబు పత్రిక మరియు సువార్తలలో నమోదు చేయబడిన యేసు బోధలకు మధ్య పోలికలకు కుటుంబ అనుబంధము కారణం కావచ్చు. యాకోబు మరియు అతని ఇతర సహోదరులు ఎదుగుచుండినప్పుడు, వారిలో పెద్దవారు ఎవరో గుర్తించలేకపోయారు అని కూడా లేఖనము స్పష్టము చేస్తుంది. యోహాను 7:5 సెలవిచ్చుచున్నట్లు:

> **ఆయన [యేసు] సహోదరులైనను ఆయనయందు విశ్వాసముంచలేదు (యోహాను 7:5).**

అయితే, తన జీవితములోని ఒక సమయములో, యాకోబు తన ప్రభువుగా యేసునందు విశ్వాసము ఉంచి రక్షించబడ్డాడు. వాస్తవానికి, ఆదిమ సంఘములో యాకోబు అంత ప్రఖ్యాతి చెందాడు కాబట్టి, గలతీ 2:9లో పౌలు అతనిని సంఘము యొక్క "స్తంభము"లలో ఒకనిగా గుర్తించాడు. అంతేగాక, 1 కొరింథీ. 15:7 ప్రకారం, పునరుత్థానము తరువాత యేసు యాకోబుకు ప్రత్యక్షమయ్యాడని మనకు తెలుసు.

యాకోబు యొక్క అధికార స్థానమును గూర్చి క్రొత్త నిబంధనలో స్పష్టముగా నివేదించబడింది. ఉదాహరణకు, అపొస్తలుల కార్యములలో అతడు మూడు మార్లు యెరూషలేము సంఘము యొక్క నాయకునిగా ప్రత్యక్షమవుతాడు. మరియు అపొస్తలుల కార్యములు 15లో, అతడు అపొస్తలుల సభకు అధ్యక్షత వహించాడని మనము చూస్తాము. సంఘములో యాకోబు యొక్క ప్రాముఖ్యతను క్రైస్తవేతరులు కూడా గుర్తించారు. క్రీ.శ. 62లో యాకోబు యొక్క హింసాత్మక మరణమును గూర్చి ఒక సుపరిచితమైన కథనమును యూదుల చరిత్రకారుడైన జోసిఫస్ వ్రాశాడు. క్రీ.శ. 93లో వ్రాయబడిన *ఎంటిక్విటీస్,* 20వ పుస్తకము, 9వ అధ్యాయము, 1వ భాగమును వినండి, అక్కడ యాకోబు మరణించిన సమయములో నెలకొన్న పరిస్థితులను జోసిఫస్ వర్ణించాడు.

> [అననస్] పెద్దల సభ యొక్క న్యాయాధిపతులను పిలచి, క్రీస్తు అను పేరుగల యేసు సహోదరుడైన యాకోబును మరియు కొంతమంది ఇతరులను వారి ఎదుట నిలువబెట్టి, వారు ధర్మశాస్త్రమును ఉల్లంఘించారు అని నిందించి, వారిని రాళ్లతో కొట్టి చంపుటకు ఆదేశములను ఇవ్వమని కోరాడు.

తాను ఎదుగుతున్న కాలములో, తన అన్న వాస్తవానికి ఎవరో యాకోబు అర్థము చేసుకొనియుండకపోవచ్చు. అయితే, తన జీవితపు తరువాతి భాగములో యాకోబు యేసే క్రీస్తు అని నమ్మి ఆయన పట్ల ఎడతెగని సమర్పణను చూపాడని జోసిఫస్ యొక్క కథనములలో, లేఖనములలో మరియు ఇతర చారిత్రిక నివేదికలలో మనము చూడవచ్చు. యుసెబియస్ తాను వ్రాసిన *ఎక్లేసియాస్టికల్ హిస్టరీ,* 2వ పుస్తకము, 23వ అధ్యాయములో ఆదిమ క్రైస్తవ సంఘ చరిత్రకారుడైన హెగెసిప్పస్ మాటలను ఉద్ధరణముగా చెబుతూ వ్రాసినట్లు:

> యేసే క్రీస్తు అని [యాకోబు] యూదులకు మరియు గ్రీకు వారికి బలమైన సాక్ష్యమిచ్చాడు.

కర్తృత్వమునకు సంబంధించిన కొన్ని సమస్యలను పరిగణిస్తూ ఇప్పటి వరకు మనము యాకోబు పత్రిక యొక్క నేపథ్యమును చూశాము కాబట్టి, ఈ పత్రిక యొక్క వాస్తవిక శ్రోతలను ఇప్పుడు మనము చూద్దాము.

## వాస్తవిక శ్రోతలు

ఒక బైబిలు పుస్తకము యొక్క రచయితను గూర్చి వీలైనంతగా తెలుసుకొనుటకు వేదాంతవేత్తలు చాలా సమయమును మరియు శక్తిని ఉపయోగిస్తారు. అయితే వాస్తవిక శ్రోతల యొక్క గుర్తింపును



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

తెలుసుకొనుట కూడా అంతే ప్రాముఖ్యమైనదిగా ఉన్నది. ఒక బైబిలు రచయిత చెబుతున్న విషయములను సరిగా వ్యాఖ్యానించాలని మనము కోరితే, రచయిత యొక్క వాస్తవిక శ్రోతలు ఎవరు మరియు చరిత్రలోని ఆ సమయమందు వారు ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొనుచున్నారు అని తెలుసుకొనుట సహాయకరముగా ఉంటుంది. యాకోబు 1:1లో మనము ఇంతకు ముందు చూసినట్లు, యాకోబు తన పాఠకులను ఈ విధంగా గుర్తించాడు:

> అన్యదేశములయందు చెదిరియున్న పండ్రెండు గోత్రములు (యాకోబు 1:1).

ఇది ఇశ్రాయేలు బయట నివసించిన యూదులకు సంబోధనగా ఉన్నది. 2:1లో, యాకోబు తన శ్రోతలను ఈ విధంగా ఉద్దేశించాడు:

> మహిమస్వరూపియగు మన ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన విశ్వాసవిషయములో... (యాకోబు 2:1).

ఈ రెండు వచనములను కలిపి చూసినట్లయితే, యాకోబు యొక్క వాస్తవిక శ్రోతలు ప్రధానముగా పాలస్తీనా వెలుపల నివసించిన యూదా క్రైస్తవులు అని ఈ వచనములు సూచిస్తాయి.

తన పుస్తకములో పలు సందర్భాలలో, యాకోబు తన శ్రోతలను "సహోదరులారా" అని ప్రేమతో సంబోధించాడు. అయితే వారితో ఈ విధంగా మాట్లాడుటకు యెరూషలేములో నివసించుచున్న యాకోబుకు ఈ శ్రోతలు అంత సన్నిహితముగా ఎలా తెలుసు? సరే, స్తెఫను హతసాక్షి అయిన తరువాత కలిగిన హింసలో భాగంగా, యెరూషలేము సంఘములోని సభ్యులు యూదయ, సమరయ ప్రాంతములలో చెదిరిపోయారని అపొ. 8:1-4లో మనము నేర్చుకుంటాము. యెరూషలేము సంఘమునకు నాయకునిగా చెదరిపోయిన ఈ "పన్నెండు గోత్రముల" సభ్యులకు యాకోబు ఈ పత్రికను వ్రాసియుండవచ్చు. అయితే, ఈ పత్రిక ఒకవేళ ఈ విశ్వాసులకు వ్రాయబడకపోయినప్పటికీ, యాకోబు యొక్క శ్రోతలు అదే పరిస్థితులలో నివసించుచున్న యూదా క్రైస్తవులైయుండవచ్చు.

తన వాస్తవిక శ్రోతలు యేసును అనుసరించిన యూదులు అను ఆలోచనకు యాకోబు ఉపయోగించిన పదములు కూడా మద్దతునిస్తాయి. ఉదాహరణకు, 2:2లో, యాకోబు తన శ్రోతల యొక్క సభను వర్ణించుటకు *సునగోగే* (*συναγωγη*) లేక "సమాజమందిరము" అను పదమును ఉపయోగించాడు. యూదుల సభను సాధారణంగా ఈ విధంగా పిలిచేవారు. మరియు 5:4లో యాకోబు "సైన్యములకు అధిపతియగు ప్రభువు," లేక *కురియోస్ సబవోత్* (*Κυρίου Σαβαὼθ*) అను పదమును ఉపయోగించాడు. ఈ పదము ఇశ్రాయేలు దేవునికి ఒక సాధారణమైన పాత నిబంధన పేరు అయిన *యహ్వే సబ ఓత్* (*יְהוָה צְבָאוֹת*) అను మాటలో నుండి వెలువడుతుంది. శ్రోతలకు బలమైన యూదా మూలములు ఉన్నప్పుడు మాత్రమే ఇట్టి భాష అర్థవంతముగా ఉంటుంది.

> యాకోబు శ్రోతల యొక్క నేపథ్యమును తెలుసుకొనుట చాలా ప్రాముఖ్యమైయున్నది ఎందుకంటే అతడు తన శ్రోతలకు ఇచ్చుటకు ప్రయత్నించుచున్న సందేశమును అర్థము చేసుకొనుటలో అది మనకు సహాయపడుతుంది... యూదా సమాజముగా, యాకోబు యొక్క శ్రోతలు, మోషే



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> ధర్మశాస్త్రమును, ప్రవక్తల సందేశమును మరియు రచనలను పొందుకున్నవారైయున్నారు... విశ్వాస జీవితమును గూర్చి, జ్ఞానవంతమైన జీవితమును గూర్చి మాట్లాడుటకు యాకోబు ఈ ఉన్నతమైన సంప్రదాయమును ఉపయోగిస్తాడు. మరియు యేసు క్రీస్తు యొక్క పునరుత్థానము వెలుగులో వీటిని వారి జీవితములకు ఎలా అనువర్తించుకోవాలో వారు అర్థము చేసుకోవాలి.
>
> — డా. స్కాట్ రెడ్డ్

ఇప్పుడు, యాకోబు యూదా క్రైస్తవులకు వ్రాస్తున్నాడు అని మనము చెప్పునప్పుడు, యాకోబు ఉద్దేశించిన సంఘములలో అన్య విశ్వాసులు లేరని అర్థము కాదు. అపొస్తలుల కార్యములు 8వ అధ్యాయములోనే మనము ఒక ఐతియోపియాకు చెందిన వ్యక్తి మారుమనస్సు పొందుటను చూస్తాము. మరియు అపొస్తలుల కార్యములు 10వ అధ్యాయములో మనము నేర్చుకొనుచున్నట్లు, అనేకమంది అన్యులు, మరియు యూదా మతమును స్వీకరించిన దైవ-భక్తిగలవారు సమాజ మందిరములో ఉండేవారని మనము నేర్చుకుంటాము. కాబట్టి, ఈ సంఘములలో కొంతమంది అన్య విశ్వాసులను కనుగొనుట ఆశ్చర్యం కలిగించదు. అయినను, రోమా. 9:8 ప్రకారం, అన్య విశ్వాసులు "అబ్రాహాము యొక్క సంతానముగా పరిగణించబడ్డారు. అనగా, రక్త సంబంధము ద్వారా యూదులైనవారి వలెనే వీరు కూడా ఇశ్రాయేలులోని పన్నెండు గోత్రములలో భాగముగా పరిగణించబడ్డారు.

పత్రిక యొక్క కర్తృత్వము మరియు వాస్తవిక శ్రోతలను పరిగణించుట ద్వారా యాకోబు పత్రిక యొక్క నేపథ్యమును మనము చూశాము. ఇప్పుడు, ఈ పత్రిక యొక్క సందర్భమును పరీక్షించుటకు సిద్ధముగా ఉన్నాము.

## సందర్భము

యాకోబు పత్రిక రచన యొక్క సందర్భమును మనము మూడు దశలలో విశదీకరిద్దాము. మొదటిగా, రచయిత మరియు శ్రోతల యొక్క స్థలమును కనుగొనుటకు ప్రయత్నిద్దాము. రెండవదిగా, ఈ పత్రిక రచింపబడిన తేదీని పరిగణిద్దాము. మూడవదిగా, యాకోబు పత్రిక యొక్క ఉద్దేశ్యమును గూర్చి ఆలోచన చేద్దాము. ఈ పత్రిక యొక్క రచయిత మరియు శ్రోతల యొక్క స్థలమును చూస్తూ ఆరంభిద్దాము.

### స్థలము

రచయిత యొక్క స్థలమును కనుగొనుట అంత కష్టమైన పని ఏమి కాదు. యాకోబు తన పరిచర్య జీవితమును యెరూషలేములో గడిపాడని క్రొత్త నిబంధన మరియు ఆదిమ సంఘ పితరులు సూచిస్తారు. మరియు క్రీ.శ. 62లో అతడు మరణించినంత వరకు అతడు యెరూషలేములో నివసించాడు. ఈ కారణము చేత, అతడు ఈ పత్రికను వేరొక స్థలము నుండి వ్రాశాడు అని ఆలోచన చేయుటకు ఎలాంటి కారణము లేదు.

వాస్తవిక శ్రోతల యొక్క స్థలము కూడా సూటిగా ఉంది. మనము ఇంతకు ముందు ప్రస్తావించినట్లు, స్తెఫను హత్య తరువాత యూదయ మరియు సమరయ ప్రాంతమంతటా చెదిరిపోయిన యూదా విశ్వాసులకు ఈ పత్రిక వ్రాయబడియుండవచ్చు. చెదిరిపోయిన ఈ విశ్వాసులు జీవించుటకు సురక్షితమైన స్థలమును వెదుకుతు ఫేనీకే, అంతియొకయ మరియు కుప్ర వరకు ప్రయాణించారు అని అపొ. 11:19 సెలవిస్తుంది. ఈ స్థలములలో ఉన్న విశ్వాసులకు యాకోబు వ్రాశాడు అని మనము నిశ్చయముగా చెప్పలేము. అయినను, "అన్యదేశములయందు చెదిరియున్న పండ్రెండు గోత్రములకు" అని యాకోబు ఇచ్చిన పరిచయ అభివాదము ఆధారంగా, ఈ స్థలములు యాకోబు యొక్క వాస్తవిక శ్రోతలు నివసించిన స్థలములు అనుటకు బలమైన సాధ్యతలు ఉన్నాయి.

> వీరు చెదరిపోయిన గోత్రముల వారని మనము నిజముగా ఆలోచిస్తాము. అనగా, స్తెఫను హతమార్చబడిన తరువాత ఫేనీకే, కుప్ర మరియు అంతియొకయ ప్రాంతములకు చెదిరిపోయిన యెరూషలేము సంఘ సభ్యులు అయ్యుండవచ్చు, మరియు వాస్తవానికి యాకోబు తన సొంత సంఘ సభ్యులైన వారికి వ్రాస్తుండవచ్చు. మరియు అతడు ఈ పత్రికలో అసలు ఏ విధమైన వేదాంతశాస్త్రమును ఇవ్వకపోవుట దీనికి ఒక కారణమైయున్నది; సువార్త యొక్క నిర్మాణమును గూర్చి కూడా అతడు మాట్లాడడు. అతడు అనేక విషయములను అసలు ప్రస్తావించడు, కాబట్టి ఒక కాపరిగా, అతడు ఈ విషయములన్నిటిని తన పరిచర్యలో ఇంతకు ముందే వారికి బోధించియుంటాడు, మరియు ఇప్పుడు ఒక కాపరి మాట్లాడు విధముగా సుపరిచితమైన శ్రోతలతో అతడు మాట్లాడాడని నా ఆలోచన... కాబట్టి, యాకోబును గూర్చిన మన అవగాహన మీద ఇది బలమైన ప్రభావమును చూపింది, కాబట్టి ఈ చెదరిపోయిన శ్రోతలను, ఆయన పరిచర్యకు ఆధీనములో ఉన్న శ్రోతలను మనము చూస్తాము, మరియు ఈ విధంగా నిర్మించుటను మనము చూస్తాము.
>
> — డా. మైఖేల్ కెన్నిసన్

యాకోబు పత్రిక యొక్క సందర్భములోని ఈ మొదటి కోణమును — రచయిత మరియు శ్రోతల యొక్క స్థలము — మనస్సులో ఉంచుకొని ఇప్పుడు ఈ పత్రిక వ్రాయబడిన తేదీని చూద్దాము.

## తేదీ

ఈ పత్రిక యొక్క మొదటి మరియు చివరి తేదీలను స్థాపించుట చాలా సులువైన పని. మొదటిగా, ఈ పత్రిక వ్రాయబడిన మొదటి తేదీ క్రీ.శ. 44 అయ్యున్నది. యెరూషలేములోని ఆదిమ సంఘము యొక్క నాయకునిగా యాకోబు ఈ పత్రికను వ్రాశాడని మనకు తెలుసు. పేతురు చెరసాల నుండి విడిపించబడిన సమయానికి యాకోబు యెరూషలేము సంఘములో ఒక ప్రాముఖ్యమైన నాయకుడైయ్యాడని అపొ. 12:17 సూచిస్తుంది. అపొ. 12:19-23 ప్రకారం, క్రీ.శ. 44లో హేరోదు అగ్రిప్ప I



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

రాజు మరణించిన సంవత్సరములో పేతురు చెరసాల నుండి విడిపించబడ్డాడు. కాబట్టి ఈ పత్రిక ఈ తేదీకి ముందు వ్రాయబడియుండకపోవచ్చు.

రెండవదిగా, ఈ పత్రిక వ్రాయబడుటకు చివరి తేదీ యాకోబు హతసాక్షి అయ్యిన సంవత్సరమైన క్రీ.శ. 62 అయ్యుండవచ్చు. ఇంతకుముందు మనము చూసినట్లు, జోసిఫసు ప్రకారం యాకోబు ఈ కాలములోనే ప్రధాన యాజకుడైన అననస్ చేతిలో మరణించాడు. ఇది పత్రిక యొక్క రచనకు ఒక కాలవ్యవధిని అందిస్తుంది.

ఈ పత్రికకు ఖచ్చితమైన తేదీని ఇచ్చుటకు సంబంధించిన చారిత్రిక సన్నివేశములు పత్రికలో ఇవ్వబడలేదు. ఈ పత్రిక తరువాత తేదీలో వ్రాయబడియుండుట కంటే మునుపటి తేదీలో వ్రాయబడియుండుట సాధ్యము అనుటకు కనీసం రెండు కారణములు ఉన్నాయి.

మొదటిగా, మనము ఇంతకు ముందు ప్రస్తావించినట్లు, 2:2లో, శ్రోతల సభలను వర్ణించుటకు యాకోబు సునగొగే (*συναγωγη*), లేక "సమాజ మందిరము" అను పదమును ఉపయోగించాడు.

"సమాజమందిరము" అను పదము క్రైస్తవ ఉద్యమము యొక్క అభివృద్ధిలో ఆరంభ దశను సూచిస్తుంది. క్రైస్తవులు సమాజమందిరములలో నుండి తోలివేయబడుటకు ముందు యాకోబు దీనిని వ్రాసియుండవచ్చు. లేక, కనీసం, క్రైస్తవులు తమ సమావేశములను "సమాజ మందిరము" అని పిలిచిన కాలములో అతడు వ్రాశాడు.

అంతేగాక, పేతురు మరియు పౌలు రచనలలో ఎక్కువగా కనిపించు యూదులు-అన్యజనుల వివాదములను గూర్చి యాకోబు పత్రికలో ఎలాంటి ప్రస్తావన లేదు.

ఆదిమ సంఘములో, ఎక్కువ సంఖ్యలో అన్యులు క్రీస్తునందు విశ్వాసముంచినప్పుడు, ఈ నూతన విశ్వాసులు యూదుల ఆచారములను అనుసరించాలా లేదా అను విషయమును గూర్చి సంఘర్షణలు జరిగాయి. యాకోబు ఇట్టి వివాదముల జోలికి పోకూడదని నిర్ణయించుకొనియుంటాడు. కాని, యాకోబు వ్రాస్తున్న యౌవ్వన సంఘ జీవితములలో ఈ వివాదములు అప్పటికి ఇంకా పెద్దగా ప్రభావము చూపియుండకపోవచ్చు కూడా.

స్థలము మరియు తేదీ దృష్ట్యా ఈ పత్రిక యొక్క సందర్భమును చూశాము కాబట్టి, ఈ పత్రిక వ్రాయుట వెనుక యాకోబు కలిగియుండిన ఉద్దేశ్యమును ఇప్పుడు చూద్దాము.

## ఉద్దేశ్యము

యాకోబు 1:2-4ను విశ్లేషించుట యాకోబు పత్రిక యొక్క ఉద్దేశ్యమును క్రోడీకరించుటలో అత్యంత ఉపయోగకరమైన మార్గములలో ఒకటైయున్నది. పరిచయ పలుకులలో యాకోబు తన శ్రోతలకు ఇలా వ్రాశాడు:

> నా సహోదరులారా, మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించునని యెరిగి, మీరు నానా విధములైన శోధనలలో పడునప్పుడు, అది మహానందమని యెంచుకొనుడి. మీరు సంపూర్ణులును, అనూ నాంగులును, ఏ విషయములోనైనను కొదువలేనివారునై యుండునట్లు ఓర్పు తన క్రియను కొనసాగింపనీయుడి (యాకోబు 1:2-4).

ఈ వాక్యభాగము సూచించుచున్నట్లు, యాకోబు యొక్క శ్రోతలు అనేక విధములైన శోధనలను ఎదుర్కొనుచుండిరి. అయితే ఆ శోధనల మధ్యలో మహానందము కలిగియుండమని యాకోబు వారికి పిలుపునిచ్చాడు. శోధనలు ఓర్పును కలిగిస్తాయని అతడు వివరించాడు. మరియు సహించువారు "సంపూర్ణులును, అనూ నాంగులును, ఏ విషయములోనైనను కొదువలేనివారై"యుంటారు. అయితే యాకోబు సందేశము యొక్క మూలము తరువాత వచనములో కనిపిస్తుంది. 5వ వచనములో, ఈ మాటలు సెలవిస్తూ యాకోబు తన ఆలోచనను పూర్తి చేశాడు:

> మీలో ఎవనికైనను జ్ఞానము కొదువగా ఉన్నయెడల అతడు దేవుని అడుగవలెను, అప్పుడది అతనికి అనుగ్రహింపబడును. ఆయన ఎవనిని గద్దింపక అందరికిని ధారాళముగ దయచేయువాడు (యాకోబు 1:5).

ఈ వచనములను ఈ పాఠంలో తరువాత మరింత వివరముగా చూద్దాము. అయితే ప్రస్తుతానికి, ఈ వాక్యభాగము పత్రికయంతటికి కేంద్రమైయున్నది. శోధనల మధ్యలో మహానందమును కలిగియుండుటకు, "దేవుని అడుగవలెను," "అప్పుడది అతనికి అనుగ్రహింపబడును." ఈ విషయమును మనస్సులో ఉంచుకొని, యాకోబు పత్రిక యొక్క ముఖ్య ఉద్దేశ్యమును మనము ఈ విధంగా క్రోడీకరించవచ్చు:

> వారు తమ శోధనల మధ్య మహానందమును అనుభవించుటకుగాను జ్ఞానమును వెదకమని యాకోబు తన శ్రోతలకు పిలుపునిచ్చాడు.

యాకోబు యొక్క శ్రోతలు ఈ సందేశమును వినుట చాలా ప్రాముఖ్యమైనదిగా ఉండెను. ఇంతకు ముందు మనము చెప్పినట్లు, యాకోబు శ్రోతలు పాలస్తీనాలో నివసించుటలేదు. వారు తమ గృహములకు దూరముగా "అన్యదేశములయందు చెదిరియున్నారు." నిస్సందేహముగా, తాము అనుభవించుచున్న శోధనల మధ్య ఆనందమును కనుగొనుట అంత సులభము కాదు. దీని వలన కొంతమంది క్రీస్తునందు విశ్వాసమును విడిచిపెట్టినట్లు అనిపిస్తుంది. బదులుగా, "లోకస్నేహము" అని యాకోబు పిలచిన దానిని వారు వెదకుచుండిరి. యాకోబు ఈ బలమైన పదములను ఉపయోగించిన యాకోబు 4:4ను వినండి:

> వ్యభిచారిణులారా, యీ లోకస్నేహము దేవునితో వైరమని మీరెరుగరా? కాబట్టి యెవడు ఈ లోకముతో స్నేహము చేయగోరునో వాడు దేవునికి శత్రువగును (యాకోబు 4:4).

స్పష్టముగా, యాకోబు యొక్క శ్రోతలలో విశ్వాసమును విడచిపెట్టినవారు ఉన్నారు. లోకస్నేహము వారిని "దేవునికి విరోధులుగా" చేస్తుంది అని యాకోబు వారిని హెచ్చరించాడు.

కాబట్టి, సంఘము యొక్క నాయకునిగా యాకోబు తన అధికారమును వ్యక్తపరచుచున్నాడు అనుటలో ఆశ్చర్యం లేదు. విశ్వాసమును నిజాయితీగా హత్తుకొను విధముగా నివసించమని యాకోబు తన శ్రోతలకు మరలా మరలా ఆజ్ఞాపించుచున్నాడు. తాను వ్రాసిన 108 వచనములలో అతడు యాభై

కంటే ఎక్కువ సూటియైన ఆజ్ఞలను ఉపయోగించాడు. మరియు వారి సందర్భాలలో ఆజ్ఞల వలె అగుపడిన అనేక ఇతర వ్యాకరణ రూపములను కూడా అతడు ఉపయోగించాడు.

అయితే తన శ్రోతలు ఎదుర్కొనిన సమస్యలకు యాకోబు ఇచ్చిన ప్రధానమైన పరిష్కారము కేవలం వారిని ఇది చెయ్యమని లేక అది చెయ్యమని ఆజ్ఞాపించుట మాత్రమే కాదు. వారు దేవుని యొద్ద నుండి వచ్చు జ్ఞానమును వెదకాలని అతడు ముఖ్యముగా తెలియజేశాడు. వారు నానా విధములైన శోధనలను ఎదుర్కొనుచుండగా దేవుని జ్ఞానము వారు ఆనందమును కలిగియుండుటకు మూలముగా ఉండెను. 4:8-10లో యాకోబు తన పాఠకులకు సెలవిచ్చిన ఈ సుపరిచితమైన మాటలను వినండి:

> **దేవునియొద్దకు రండి, అప్పుడాయన మీయొద్దకు వచ్చును... ప్రభువు దృష్టికి మిమ్మును మీరు తగ్గించుకొనుడి. అప్పుడాయన మిమ్మును హెచ్చించును (యాకోబు 4:8-10).**

దేవుడు వారిని హెచ్చించుటకుగాను, విశ్వాసులు తమను తాము తగ్గించుకోవాలని యాకోబు సూచించాడు. దేవుని ఎదుట తగ్గింపును చూపుట జ్ఞానమునకు మార్గమైయున్నదని అతడు బోధించాడు. తగ్గింపుగల సమర్పణతో క్రీస్తు అనుచరులు దేవుని యొద్దకు వచ్చినప్పుడు, వారు శోధనలను ఎదుర్కొనుచుండగా వారు పొందుకొను జ్ఞానము ఆనందమును కలిగిస్తుంది.

*యాకోబు పత్రిక యొక్క పరిచయం*లో ఇప్పటి వరకు, యాకోబు పత్రిక యొక్క నేపథ్యమును మనము చూశాము. ఇప్పుడు ఈ పత్రిక యొక్క నిర్మాణము మరియు విషయములను చూచుటకు మనము సిద్ధముగా ఉన్నాము.

## నిర్మాణము & విషయములు

జ్ఞానము శోధనల మధ్య ఆనందమును పొందుకొను మార్గమైయున్నదని తెలియజేయుట మీద యాకోబు పత్రిక ఎక్కువ సమయమును వెచ్చిస్తుంది అని నేను ఇంతకు ముందే తెలియపరచాను. జ్ఞానము మీద ఈ ఉద్ఘాటన ఈ పుస్తకము యొక్క ఉద్దేశ్యమును గూర్చి మరిన్ని విషయములను అర్థము చేసుకొనుటలో మనకు సహాయపడుతుంది. యాకోబు పుస్తకము క్రొత్త నిబంధనలోని జ్ఞాన సాహిత్య పుస్తకమైయున్నదని అనేకమంది వ్యాఖ్యానకర్తలు తెలిపారు. మరియు ఈ పత్రిక యొక్క అసాధారణమైన నిర్మాణమును మరియు విషయములను అర్థము చేసుకొనుటలో ఈ దృక్కోణము సహాయము చేస్తుంది.

యాకోబు ఈ పత్రికను వ్రాసిననాటికి, పాత నిబంధనలో నుండి వెలువడిన సుదీర్ఘమైన చరిత్ర కలిగిన జ్ఞాన సాహిత్యము విరివిగా అందుబాటులో ఉండేది. పాత నిబంధన జ్ఞాన సాహిత్య రచనలలో, యోబు మరియు ప్రసంగి గ్రంథములు, సామెతలు గ్రంథము మరియు అనేక ఇతర జ్ఞాన కీర్తనలు మరియు ప్రవచన జ్ఞాన వాక్యములు భాగమైయున్నాయి. ఈ పాత నిబంధన సాహిత్యమునకు యాకోబు రుణపడియుండుట అనేక విధములుగా కనిపిస్తుంది. ఉదాహరణకు, 5:11లో, ఓర్పును గూర్చి మాట్లాడుటకు యోబు గ్రంథములోని ముఖ్య పాత్రయైన యోబు యొక్క ఉదాహరణను యాకోబు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఉపయోగిస్తాడు. అంతేగాక, యాకోబు ఉపదేశము, విధవరాండ్రు మరియు అనాధలతో వ్యవహరించుట, బీదరికము, మరియు పక్షపాతము వంటి అంశములను గూర్చి కూడా మాట్లాడాడు. ఈ అంశములు సామెతలు గ్రంథములోని అంశములను అనేక విధాలుగా ప్రతిబింబిస్తాయి.

> యాకోబు పత్రికను మనము చదివినప్పుడు, "జ్ఞానము" అను పదమును మనము చాలా తరచుగా చూస్తాము. అతడు స్పష్టముగా గొప్ప జ్ఞానమునకు — ఇహలోక జ్ఞానము కాదుగాని, పైనుండి వచ్చు జ్ఞానము — విలువనిస్తాడు. మరియు అతని కంటే ముందు వ్రాయబడిన జ్ఞాన సాహిత్యము అతని జీవితము మీద గొప్ప ప్రభావమును చూపింది అని ఆలోచించునట్లు జ్ఞానమునకు విలువనిచ్చుట మరియు పత్రిక యొక్క నిర్మాణము మనలను పురికొల్పుతుంది. ఇప్పుడు, దీనిని మనము అతడు సామెతలు గ్రంథమును ఉపయోగించుటలో, మరియు జ్ఞాన సాహిత్య సందర్భములో తరచుగా మాట్లాడిన మన ప్రభువైన యేసు యొక్క మాటలను జ్ఞాపకము చేసుకొనుటలో చాలా స్పష్టముగా చూడవచ్చని నా ఆలోచన... దీనితో పాటు, నిబంధనలకు మధ్య కాలములో జ్ఞాన ఆలోచన, జ్ఞాన రచనలు, వాస్తవానికి, జ్ఞాన రచనా సాహిత్యము యొక్క పురోగతి జరిగింది. మరియు యాకోబు పత్రిక అంతటిలో మనము ఆ జ్ఞాన సాహిత్యములోని అంశములను ఎక్కువగా చూస్తాము అని నా ఆలోచన. కొన్నిసార్లు మనము ఒకే రకమైన నిర్మాణమును కూడా చూస్తాము. కాని అనేక అంశములు సామెతలు గ్రంథములోను మరియు యేసుతోను ఆరంభమైయ్యాయని నేననుకుంటాను, కాబట్టి యేసు మరియు సామెతలు గ్రంథము యాకోబు మీద ఎక్కువ ప్రభావమును చూపాయని నేననుకుంటాను. అయితే ఆ సాహిత్యము మరియు రెండవ దేవాలయ యూదా మత కాలములోని మరియు యేసు కాలములోని సామెతల రూప జ్ఞానము కూడా యాకోబు పత్రికలో చాలా ప్రాముఖ్యమైయున్నది.
>
> — డా. డేవిడ్ డబ్ల్యు. చాప్మన్

లేఖనము వెలుపల ఉన్న ఇతర ప్రాముఖ్యమైన సాహిత్య రచనలైన *ది విస్డం ఆఫ్ సిరాక్,* లేక సిరాక్, మరియు *ది విస్డం ఆఫ్ సోలమన్* యొక్క అంశములను కూడా యాకోబు పత్రిక ప్రతిబింబిస్తుంది. యాకోబు దినములలో ఈ పుస్తకములు సుపరిచితమైయుండినవి, మరియు అతడు వ్రాసిన పత్రికకు మరియు వీటికి బలమైన సారూప్యతలు ఉన్నాయి. ఒక ఉదాహరణగా, సిరాక్ 1:26లో, మనము ఇలా చదువుతాము:

> మీరు జ్ఞానమును కోరితే, ఆజ్ఞలను పాటించండి, అప్పుడు ప్రభువు మీకు అనుగ్రహిస్తాడు.

మరియు యాకోబు 1:5లో ఇలా వ్రాయబడియుంది:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> మీలో ఎవనికైనను జ్ఞానము కొదువగా ఉన్నయెడల అతడు దేవుని అడుగవలెను, అప్పుడది అతనికి అనుగ్రహింపబడును. ఆయన ఎవనిని గద్దింపక అందరికిని ధారాళముగ దయచేయువాడు (యాకోబు 1:5).

ఈ విధములైన జ్ఞాన సాహిత్యముతో పాటుగా, సువార్తలలో నమోదు చేయబడిన యేసు ఇచ్చిన ఉపదేశములలో చాలా వరకు ఇశ్రాయేలులోని జ్ఞాన సాహిత్యమును పోలియున్నవి. మరియు యాకోబు రచనలు మరియు యేసు ఉపదేశముల మధ్య వ్యాఖ్యానకర్తలు అనేక పోలికలను గుర్తించారు. ఉదాహరణకు, మత్తయి 5:10లో యేసు పలికిన మాటలను వినండి:

> నీతినిమిత్తము హింసింపబడువారు ధన్యులు; పరలోక రాజ్యము వారిది (మత్తయి 5:10).

దీనిని యాకోబు 1:12తో పోల్చిచూడండి, అక్కడ యాకోబు ఇలా వ్రాస్తున్నాడు:

> శోధన సహించువాడు ధన్యుడు; అతడు శోధనకు నిలిచినవాడై ప్రభువు తన్ను ప్రేమించువారికి వాగ్దానము చేసిన జీవకిరీటము పొందును (యాకోబు 1:12).

> మొదటి శతాబ్దపు మరియు అంతకు ముందు కాలము నాటి యూదుల జ్ఞాన సాహిత్యము ముఖ్యముగా యాకోబు పని చేయుచున్న సాంస్కృతిక మరియు సాహిత్య పరిసరాలలో  బలమైన ప్రభావమును చూపింది. వాస్తవానికి, యాకోబుకు మరియు పాత నిబంధనలోను, యూదుల సాహిత్యములోను ఉన్న ఇతర సాహిత్యముల మధ్య అనేక సూచితములు మరియు పోలికలు ఉన్నాయి. యాకోబు సామెతలు గ్రంథమును రెండుసార్లు ఉపయోగిస్తాడని, కనీసం ఒకసారి మరియు రెండుసార్లు కావచ్చు, మీకు తెలుసు మరియు క్రొత్త నిబంధన కాలమునకు సుమారుగా ఒక శతాబ్దము క్రితం వ్రాయబడిన జీసస్ బెస్ సిరాక్ యొక్క జ్ఞాన సాహిత్యమును అతడు విశేషముగా ఉపయోగిస్తాడు… అయితే జ్ఞానము విషయములో యాకోబుకు ఒక విశేషత ఉన్నది, మరియు అది, అతడు తన జ్ఞానమును యేసు యొక్క బోధతో చాలా దగ్గరగా జతపరుస్తాడు… ఓడలు చిన్న తెరచాపల ద్వారా నియంత్రించబడుట, సహనముతో వేచిచూచు రైతులు, మరియు ప్రయాణించు వర్తకులు వంటి వ్యక్తీకరణములతో యాకోబు పత్రిక క్రొత్త నిబంధనలోనే అత్యంత సౌందర్యవంతమైన ఉదాహరణలను ఇచ్చునదిగా ఉన్నది. దానిలో ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. ఇదంతా జ్ఞానము చూపు ప్రభావమైయున్నది. అయితే యాకోబు పత్రికలోని విషయములు యేసు రాజ్యమును తెలియపరచు విధానమును మరియు రాజ్య సన్నిధి ఒకని జీవితమును మార్చు విధానమును ముందుకు కొనసాగించుచున్నాయి.
>
> — డా. డెన్ మెక్ కార్ట్నే



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

జ్ఞాన సాహిత్యముతో యాకోబు కలిగియుండిన దగ్గర సంబంధం కారణంగా, ఈ పత్రిక యొక్క నిర్మాణము మనము ఊహించుదాని కంటే భిన్నముగా ఉన్నది. దీని నిర్మాణము సులువైనది కాదు అని ఈ పత్రికను ఒకసారి చూస్తే అర్థమవుతుంది. వాస్తవానికి, ఆధునిక దృష్టికోణము నుండి, అది చాలా గజిబిజిగా కూడా అనిపించవచ్చు. సామెతలు గ్రంథము వలెనే, యాకోబు పత్రిక కూడా అనేక ప్రాముఖ్యమైన అంశములతో వ్యవహరిస్తుంది. మరియు అది మరొక అంశమునకు కొనసాగుటకు ముందు ఒక అంశము మీద కొన్ని వచనములను మాత్రమే వెచ్చిస్తుంది. అప్పుడప్పుడు, ఒకటి లేక ఎక్కువ అంశములను పత్రికలో తరువాత వివరిస్తుందిగాని, ఏ విధమైన స్థిరత్వము కనిపించదు. యాకోబు పత్రికలో అసలు నిర్మాణము లేదని కూడా కొందరు వ్యాఖ్యానకర్తలు తేల్చిచెప్పారు. అది ఎలాంటి క్రమము లేక ఆలోచనల వరుసలేని జ్ఞాన సంబంధమైన మాటల యొక్క సంపుటి మాత్రమే అయ్యున్నదని వారు సూచించారు.

అయితే, ఇక్కడ మనము కొంత జాగ్రత్త వహించాలి. ఈ పత్రిక ఎలాంటి క్రమము లేకుండా అసలు సంబంధమే లేని వచనములను కలిగియున్న ఒక గజిబిజితో కూడిన గందరగోళము కాదు. యాకోబు పత్రిక రూపములోను మరియు నిర్మాణములోను జ్ఞాన సాహిత్యమును ప్రతిబింబించుచున్నప్పటికీ, అది అనేక విధాలుగా జ్ఞాన సాహిత్యమునకు భిన్నముగా ఉన్నది. ఇతర జ్ఞాన సాహిత్యమునకు భిన్నముగా, యాకోబు పత్రిక కొన్ని సంఘముల కొరకు వ్రాయబడింది. ఈ కారణము చేత, అది ఇతర క్రొత్త నిబంధన పత్రికల యొక్క నిర్మాణ లక్షణములను ప్రతిబింబిస్తుంది.

యాకోబు పత్రిక యొక్క నిర్మాణము లేక కూర్పును గూర్చి వ్యాఖ్యానకర్తల మధ్య చాలా తక్కువ సమ్మతి ఉన్నది. అయితే ఈ పాఠం యొక్క ఉద్దేశ్యముల కొరకు, ఈ పుస్తకమును మేము ఏడు భాగములుగా విభాగించాము.

- యాకోబు 1:1లో యాకోబు ఇచ్చిన అభివాదముతో ఈ పత్రిక ఆరంభమవుతుంది.
- మొదటి ప్రధాన భాగము, జ్ఞానము మరియు ఆనందము అను పుస్తకములోని ముఖ్య అంశము యొక్క పరిచయమైయున్నది, దీనిని యాకోబు 1:2-18లో చూస్తాము.
- రెండవ ప్రధాన భాగము జ్ఞానము మరియు విధేయత పట్ల యాకోబు చూపిన ఆసక్తిని వ్యక్తపరుస్తుంది, దీనిని యాకోబు 1:19-2:26లో మనము చూస్తాము.
- యాకోబు 3:1-4:12లోని మూడవ ప్రధాన భాగము క్రైస్తవ సమాజములో జ్ఞానము మరియు సమాధానమును గూర్చినదైయున్నది.
- యాకోబు 4:13-5:12లోని నాల్గవ ప్రధాన భాగము జ్ఞానము మరియు భవిష్యత్తు మీద దృష్టిపెడుతుంది.
- యాకోబు 5:13-18లో ఉన్న ఐదవ మరియు చివరి ప్రధాన భాగము జ్ఞానము మరియు ప్రార్థన అని వర్ణించబడు అంశమునకు అంకితం చేయబడింది.
- ఈ ఐదు ప్రధాన భాగముల తరువాత 5:19 మరియు 20లో ముగింపు బోధన ఉంది.

యాకోబు 1:1లోని అభివాదముతో ఆరంభించి, ప్రతి విభాగమును మరింత దగ్గరగా పరిశీలిద్దాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## అభివాదము (1:1)

1:1లో యాకోబు యొక్క క్లుప్త అభివాదమును మరొకసారి వినండి:

> దేవునియొక్కయు ప్రభువైన యేసుక్రీస్తు యొక్కయు దాసుడైన యాకోబు అన్యదేశములయందు చెదిరియున్న పండ్రెండు గోత్రములవారికి శుభమని చెప్పి వ్రాయునది (యాకోబు 1:1).

ఇక్కడ యాకోబు తనను తాను వర్ణించుకున్న విధానమును మనము నిర్లక్ష్యం చేయకూడదు. అతడు తనను తాను "దేవునియొక్కయు ప్రభువైన యేసుక్రీస్తు యొక్కయు దాసుడైన" అని సంబోధించాడు. యాకోబు తనను తాను సంఘము యొక్క నాయకునిగా, లేక యేసు యొక్క సహోదరునిగా పరిచయం చేసుకొనియుండవచ్చు. బదులుగా, తాను దేవునియొక్కయు ప్రభువైన యేసుక్రీస్తు యొక్కయు దాసుడను అని పరిచయం చేసుకొనుటకు నిర్ణయించుకున్నాడు. ఈ ద్వంద్వ సంబోధన యాకోబు కలిగియుండిన తగ్గింపు జీవితమును గూర్చి అతడు ఇచ్చిన వ్యక్తిగత కథనమైయుండవచ్చు, మరియు ఈ అంశమును గూర్చి అతడు తన పుస్తకములో తరువాత మాట్లాడతాడు. అతడు తన సహోదరుడైన యేసు యొక్క దాసుడైయున్నాడని స్పష్టము చేస్తూ ఈ తగ్గింపును ఎత్తి చూపాడు.

అభివాదము తరువాత, మొదటి ప్రధాన విభజన జ్ఞానము మరియు ఆనందము మీద దృష్టిపెడుతుంది.

## జ్ఞానము మరియు ఆనందము (1:2-18)

యెరూషలేములో నుండి తరమబడి మధ్యధరా ప్రాంతమంతా చెదరిపోయిన క్రైస్తవులకు యాకోబు ఈ పత్రికను వ్రాశాడు. వారు నానావిధములైన శోధనలను ఎదుర్కొనుచున్నారు మరియు నిస్సందేహముగా అవి వారిని నిరుత్సాహపరిచాయి. ఈ కారణము చేత, జ్ఞానము యొక్క ప్రాముఖ్యతను గూర్చి యాకోబు పలికిన మొదటి మాటలు ఆనందము కొరకు ఇవ్వబడిన పిలుపుతో ఆరంభమవుతాయి. యాకోబు 1:2, 3లో యాకోబు తన శ్రోతలకు సెలవిచ్చిన ఈ మాటలను వినండి:

> నా సహోదరులారా, … మీరు నానా విధములైన శోధనలలో పడునప్పుడు, అది మహానందమని యెంచుకొనుడి (యాకోబు 1:2, 3).

ఈ వాక్యభాగము ముఖ్యముగా "నానావిధములైన శోధనలను" ఎదుర్కొనుచున్న ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతుంది కాబట్టి మనకు వింతగా అనిపించవచ్చు. అయితే శోధనలను "మహానందము"గా భావించమని యాకోబు ఇచ్చిన పిలుపు మనము ఊహించునంత అసాధారణమైనది ఏమి కాదు.

"మహానందము" అను పదము గ్రీకు వ్యక్తీకరణమైన *పసన్ కరణ్* (*πᾶσαν χαρὰν*) నుండి వెలువడుతుంది, మరియు దీనిని "సంపూర్ణమైన, చెరపలేని ఆనందం" అని అనువదించవచ్చు. ఇట్టి ప్రోత్సాహము యాకోబు దినములలోని ఇతర జ్ఞాన సాహిత్యములో కూడా ఇవ్వబడేది. చాలాసార్లు,



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

తమను తాము ధన్యులుగా భావించుటకు ఇబ్బందిపడువారిని ప్రోత్సహించుటకు జ్ఞాన సాహిత్యములు వ్రాయబడేవి. ఉదాహరణకు, హింసింపబడినప్పుడు "సంతోషించి ఆనందించుడి" అని చెబుతూ మత్తయి 5:12లో యేసు ధన్యవచనములను ముగిస్తున్నాడు.

ఇంతకు ముందు మనము చెప్పినట్లు, 1:3-4లో, శోధనలను సహించునప్పుడు విశ్వాసులు "సంపూర్ణులును, అనూ నాంగులును" అవుతారని యాకోబు బోధించాడు. మరొక మాటలో, దేవుని ప్రజలు శ్రమలను సహించినప్పుడు, దేవుడు వారి కొరకు ఉద్దేశించిన సంపూర్ణత అంతటిలోనికి వారు ఎదుగుతారు. కాని వాస్తవానికి, శ్రమల మధ్యలో ఇది ఎలా నిజమైయున్నదో చూచుట అత్యంత నిజాయితీగల విశ్వాసులకు కూడా చాలాసార్లు కష్టమవుతుంది. ఇందు మూలముగానే, తరువాత వచనములోనే, దేవుని యొద్ద నుండి కలుగు జ్ఞానమును అన్వేషించమని యాకోబు తన పాఠకులకు తెలియజేయుచున్నాడు. యాకోబు 1:5లోని ఈ మాటలను జ్ఞాపకము చేసుకోండి:

> మీలో ఎవనికైనను జ్ఞానము కొదువగా ఉన్నయెడల అతడు దేవుని అడుగవలెను, అప్పుడది అతనికి అనుగ్రహింపబడును. (యాకోబు 1:5).

శోధనల మధ్య మహానందము కలిగియుండాలని కోరువారు సహాయము కొరకు దేవుని అడగాలి. వారి శోధనలు వారికి ఏ విధంగా మేలు చేస్తాయో అర్థము చేసుకొనుటకు వారికి జ్ఞానము కావాలి. మరియు అట్టి జ్ఞానము కొరకు దేవుని మనము అడిగినట్లయితే, ఆయన మనకు దానిని అనుగ్రహిస్తాడు. 1:17లో యాకోబు తెలియజేసినట్లు, దేవుడు తన ప్రజలకు మంచివైన మరియు శ్రేష్ఠమైన వరములను అనుగ్రహిస్తాడు. 1:18లో ఈ నిశ్చయతను ఇస్తూ యాకోబు ఈ విభాగమును ముగిస్తాడు:

> [దేవుడు] తాను సృష్టించిన వాటిలో మనము ప్రథమఫలముగా ఉండునట్లు సత్యవాక్యమువలన మనలను తన సంకల్ప ప్రకారము కనెను (యాకోబు 1:18).

శోధనలలో దేవుడు ఎలా కార్యము చేస్తాడో గ్రహించు ఆనందమును మనము పొందుకున్నప్పుడు, మనము ఆనందించగలము. దేవుడు మనలను నిత్య రక్షణ అను ఆశీర్వాదము కొరకు సిద్ధపరిచాడు అను నిశ్చయతను జ్ఞానము మనకు ఇస్తుంది.

జ్ఞానము మరియు ఆనందమును గూర్చి అతడు చేసిన చర్చ తరువాత, యాకోబు జ్ఞానము మరియు విధేయత మధ్య ఉన్న అనుబంధమును వర్ణించాడు.

## జ్ఞానము మరియు విధేయత (1:19-2:26)

ఈ భాగములో, యాకోబు జ్ఞానము మరియు విధేయతను మూడు మౌలిక దశలలో చర్చించాడు. ఆరంభించుటకు, కేవలం వినుట లేక మాట్లాడుట కంటే క్రియలను చేయుట ప్రాముఖ్యమైయున్నది అను విషయమును 1:19-27 పరిచయం చేస్తుంది.

### క్రియలు (1:19-27)

1:22లో మనము ఈ మాటలను చదువుతాము:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> మీరు వినువారు మాత్రమైయుండి మిమ్మును మీరు మోసపుచ్చుకొనకుండ, వాక్యప్రకారము ప్రవర్తించువారునైయుండుడి (యాకోబు 1:22).

కేవలం వాక్యమును వినుట మాత్రమే మంచిది కాదు. దేవుని యొద్ద నుండి వచ్చు జ్ఞాన వచనములు నమ్మకమైన విధేయతలోనికి కూడా నడిపించాలి. లేనియెడల, మనలను మనము మోసము చేసికొనుచున్నాము.

> మనము నమ్ముచున్నామని చెప్పు విషయములను మనము అభ్యసించాలని యాకోబు నిజముగా ఉద్ఘాటించుచున్నాడని యాకోబు పత్రికను చదివినప్పుడు మీరు అర్థము చేసుకుంటారు. పత్రిక అంతటిలో ఇది ఒక ప్రాముఖ్యమైన అంశమైయున్నది. యాకోబు దీనిని ఎందుకు ఉద్ఘాటించుచున్నాడు అను ప్రశ్నను మనము అడగాలి? యాకోబు వాస్తవిక లోకములో నివసించుచున్నాడు, వాస్తవిక ప్రజల మధ్య పరిచర్య చేయుచున్నాడు అనునది మొదటి జవాబైయున్నది, మరియు మనము నివసించు లోకములో మాటలు చులకన అయినవి, దీనిలో మనము దేవుని నమ్ముచున్నాము అని చెప్పుట సులభమే కాని, ఆ నమ్మకము క్రియల రూపములో ఎలా ఉంటుందో చూచుట చాలా కష్టమైన పనిగా ఉన్నది. ఇది కేవలం యాకోబుకు మాత్రమే గాక యేసుకు కూడా ఒక సవాలైయుండినది... మాటలు చెప్పుట మరియు కార్యములు చేయుట ఒకటి కాదు. యేసుకు ఈ విషయము తెలుసు. యాకోబుకు ఈ విషయము తెలుసు. వారు వాస్తవిక లోకములో నిజమైన సమస్యను ఎదుర్కొనుచున్న నిజమైన ప్రజలకు పరిచర్య చేయుటకు ప్రయత్నించారు.
>
> — డా. జిమ్మీ అగన్

తన పాఠకులు కేవలం దేవుని వాక్యమును వినువారిగా మాత్రమే ఉండకూడదని యాకోబు ఆశించాడు. వారు తమ విశ్వాసమును క్రియల రూపములో చూపాలని అతడు కోరాడు. ఈ అంశము యాకోబుకు ఎంత ప్రాముఖ్యమైనది అంటే, అతడు దీనిని 1 మరియు 2 అధ్యాయములలో ప్రధానముగా చర్చించినప్పటికీ, తన పత్రికలో మరలా మరలా అతడు దీనిని ప్రస్తావించాడు. ఉదాహరణకు, 3:13లో, జ్ఞానము మరియు విధేయత మధ్య గల అనుబంధమును గూర్చి యాకోబు కలిగియుండిన దృక్కోణము మరొకసారి ప్రత్యక్షమవుతుంది. యాకోబు ఇలా వ్రాస్తున్నాడు:

> మీలో జ్ఞాన వివేకములు గలవాడెవడు? వాడు జ్ఞానముతోకూడిన సాత్వికముగలవాడై, తన యోగ్య ప్రవర్తనవలన తన క్రియలను కనుపరచవలెను (యాకోబు 3:13).

ఈ వచనము సూచించుచున్నట్లు, శోధనలు మరియు శ్రమల మధ్య దేవుని ఉద్దేశ్యములను గూర్చిన జ్ఞానము మరియు అవగాహన ఒక పాండిత్యమునకు సంబంధించిన విషయము మాత్రమే కాదు.

దానిని కలిగియున్నవారు తమ మంచి జీవితముల ద్వారా, అనగా దేవుడిచ్చు జ్ఞానములో నుండి పుట్టు తగ్గింపు జీవితముతో చేయు కార్యముల ద్వారా దానిని చూపుతారు.

కాబట్టి, 1:27లో, నిజమైన పవిత్రతను, మతమును ఈ విధంగా క్రోడీకరించుట ద్వారా క్రియల యొక్క అవసరతను గూర్చిన ఈ భాగమును యాకోబు ముగిస్తాడు:

> తండ్రియైన దేవునియెదుట పవిత్రమును నిష్కళంకమునైన భక్తి యేదనగా దిక్కులేని పిల్లలను విధవరాండ్రను వారి యిబ్బందిలో పరామర్శించుటయు, ఇహలోకమాలిన్యము తనకంటకుండ తన్నుతాను కాపాడుకొనుటయునే (యాకోబు 1:27)

> యాకోబు మతమును గూర్చి — దానిని "శుద్ధమైన మరియు నిర్దోషమైన అని పిలుస్తాడు" — చాలా నిజాయితీగా ఇలా మాట్లాడతాడు: "దిక్కులేని పిల్లలను విధవరాండ్రను వారి యిబ్బందిలో పరామర్శించుటయు, ఇహలోకమాలిన్యము తనకంటకుండ తన్నుతాను కాపాడుకొనుటయునే." మరియు అనేక విధాలుగా భౌతికవాదమైనదిగా ఉన్న మన సంస్కృతిలో, ఇవి ఒకే నాణెము యొక్క రెండు వైపులైయున్నవి, అనగా మన చుట్టు ఉన్న బీదలను కనికరించకపోవుట ద్వారా, లేక వారి బీదరికము వెనుక ఉన్న క్రమబద్ధమైన కారణములను చూడకుండా దానికి వారు స్వయంగా కారణమైయున్నారు అని చెప్పుట ద్వారా, లేక వనరులు కలిగియున్న మన వైపు చూసుకుంటూ, మనము ఉన్నతమైనవారమని భావిస్తూ, లేక మనకు దేవుని ఆశీర్వాదము ఉన్నది మరియు పేదలకు లేదని భావిస్తూ ఒక విధముగా మనము కలుషితమైపోతాము, కాని వాస్తవానికి చాలాసార్లు పేదల విశ్వాసము వారు అనుభవించిన శ్రమలను అనుభవించని ప్రజల కంటే బలమైనదిగాను, మరింత నిజాయితీగాను ఉండుటను మనము చూస్తాము.
>
> — రెవ. డా. థుర్మాన్ విలియమ్స్

క్రియల కొరకు ఇవ్వబడిన ఈ పరిచయ పిలుపు తరువాత, యాకోబు 2:1-13లో పక్షపాతము అను సమస్య మీద దృష్టిపెట్టుట ద్వారా జ్ఞానము మరియు విధేయత మధ్య ఉన్న సంబంధమును మరింతగా వివరిస్తాడు.

### పక్షపాతము (2:1-13)

యాకోబు శ్రోతలలో కొందరు ధనికులకు ప్రాధాన్యతనిస్తు పేదలను నిర్లక్ష్యము చేస్తున్నారు. మరియు ఈ భాగములో, "రాజ నియమము" అని పిలువబడు దానిపై సరియైన ఆసక్తిని చూపమని పిలుపునిస్తూ యాకోబు ఈ సమస్యకు పరిష్కారమును ఇచ్చుటకు ప్రయత్నించాడు. 2:8లో యాకోబు ఇలా వ్రాస్తున్నాడు:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> మెట్టుకు "నీవలె నీ పొరుగువాని ప్రేమించుమను" లేఖనములో ఉన్నట్టి ప్రాముఖ్యమైన యీ ఆజ్ఞను మీరు నెరవేర్చినయెడల బాగుగనే ప్రవర్తించువారగుదురు (యాకోబు 2:8).

ప్రాముఖ్యముగా, ధనికులకు ప్రాధాన్యతనిచ్చుట కొరకు బీదలను నిర్లక్ష్యము చేయుట "పొరుగువానిని ప్రేమించుట"లో విఫలమగుట అయ్యున్నది. మరియు రాజ నియమమును పాటించుట ద్వారా వారు పక్షపాతము అను పాపమును నిరోధించాలని యాకోబు బోధించాడు.

> యాకోబు పత్రికలో మనము ధనికులు మరియు బీదలతో వారి అనుబంధమును గూర్చిన బోధను చూస్తాము, మరియు ఇది లూకా 16లో మన రక్షకుని యొక్క బోధనకు సరియైన ప్రతిబింబముగా ఉన్నది. యాకోబు పత్రిక యొక్క రెండవ అధ్యాయములో, ఆయనను ప్రేమించు పేదలను తన రాజ్య వారసులుగా దేవుడు ఎన్నుకొనిన విషయము మీకు ఎలా తెలియదు అని అతడు ప్రశ్నించుచున్నాడు... ధనికులు క్రైస్తవ సభలకు వచ్చుచుండినప్పుడు వారి పట్ల మొగ్గు చూపుట ద్వారా పక్షపాతము చూపుట జరిగింది. వారికి కొంత ప్రత్యేకత ఇవ్వబడుతుంది — "మీరు నా స్థలంలో కూర్చోవచ్చు; సంఘములో ఉన్న ఉత్తమమైన స్థలములో మీరు కూర్చోవచ్చు." పేదలకు దేవుని రాజ్యములో సంపూర్ణ స్థానము ఉన్నదని, సంపూర్ణ స్వాస్థ్య హక్కులు ఉన్నాయి కాబట్టి దేవుని ప్రజల మధ్య కూడా వారికి గౌరవమును, మర్యాదను చూపుతూ, వారికి సంపూర్ణ సభ్యత్వమును ఇవ్వాలని యాకోబు హెచ్చరించాడు.
>
> — డా. గ్రెగ్ పెర్రీ

మనము ఇంతకు ముందు చూసినట్లు, దేవుని ధర్మశాస్త్రము మీద యాకోబు పత్రిక ఒక విశేషమైన దృష్టిని పెడుతుంది. యాకోబు అభిప్రాయం ప్రకారం, ఒకరికొకరు సహాయం చేసుకోవాలని, బీదలను కనికరించాలని, పక్షపాతమును నివారించాలని, మరియు అనేక ఇతర విషయములను ధర్మశాస్త్రము మనకు బోధిస్తుంది. అయితే మనము జాగ్రత్తగా ఉండని పక్షమున ఈ అనుకూల దృక్పథము యొక్క దురుపయోగం జరిగే అవకాశం ఉంది. మన సొంత నీతి క్రియల ద్వారా దేవుని ఎదుట మనలను మనము సమర్థించుకొనుటకు దేవుని ధర్మశాస్త్రము ఏ విధంగా వ్యర్థముగా ఉపయోగించబడుతుందో ఆధునిక క్రైస్తవులు ఎత్తి చూపుతారు. మరియు దేవుని ధర్మశాస్త్రమును ఈ విధంగా దూషించుటను మనము తిరస్కరించుట సరియైన పనే. అయితే, భిన్నముగా, యాకోబు పత్రిక ధర్మశాస్త్రములోని వేరొక కోణమును ఉద్ఘాటిస్తుంది. ధర్మశాస్త్రము ద్వారా ఏ ఒక్కరు నీతిమంతులుగా తీర్చబడుటకు అవకాశం లేదని యాకోబు బోధించినప్పటికీ, దేవుని ధర్మశాస్త్రము మన జ్ఞానమునకు మూలమైయున్నది. మరియు మనము దానికి విధేయులమైయుండాలి. అవును, మనము పాత నిబంధన కాలములో నివసించువారి వలె ధర్మశాస్త్రమును పాటించము; మనము దేవుని ధర్మశాస్త్రమును ఎల్లప్పుడు క్రీస్తు మరియు క్రొత్త నిబంధన బోధనల వెలుగులో అనువర్తించాలి. అయితే



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

రక్షణ నిమిత్తము క్రీస్తునందు విశ్వాసముంచినవారు దేవునికి కృతజ్ఞత తెలుపుటకు ధర్మశాస్త్రమును పాటిస్తారు, ఎందుకంటే అది దేవుని జ్ఞానము యొక్క ప్రత్యక్షత అయ్యున్నది. ఈ భావనలో, యాకోబు కీర్తనలు 19:7లోని ఈ మాటలను ప్రతిధ్వనిస్తున్నాడు:

> యెహోవా నియమించిన ధర్మశాస్త్రము యథార్థ మైనది అది ప్రాణమును తెప్పరిల్లజేయును. యెహోవా శాసనము నమ్మదగినది అది బుద్ధిహీనులకు జ్ఞానము పుట్టించును (కీర్తనలు 19:7).

దేవుని జ్ఞానమునకు ప్రతిస్పందనగా క్రియల యొక్క ప్రాముఖ్యతను మరియు దేవుని రాజ నియమమును పాటించుట ద్వారా పక్షపాతమును ఎదురించుట యొక్క ప్రాముఖ్యతను పరిచయం చేసిన తరువాత, 2:14-26లో యాకోబు విశ్వాసము మరియు విధేయత మధ్య ఉన్న అనుబంధమును గూర్చి మాట్లాడాడు.

### విశ్వాసము (2:14-26)

2:14లో, యాకోబు ఇలా ప్రశ్నించాడు:

> నా సహోదరులారా, క్రియలు లేనప్పుడు ఎవడైనను తనకు విశ్వాసము కలదని చెప్పినయెడల ఏమి ప్రయోజనము? అట్టి విశ్వాసమతని రక్షింపగలదా? (యాకోబు 2:14)

"లేదు" అని బల్లగుద్ది చెప్పుట ద్వారా యాకోబు ఈ ప్రశ్నకు జవాబునిచ్చాడు. అతడు దీనిని అనేక విధాలుగా చేశాడు. మొదటిగా, దేవుని గూర్చిన నిజమైన విషయములను అపవాది కూడా నమ్ముతాడని, మరియు అది వానికి ఏ మేలు చేయదు అని అతడు ఉద్ఘాటించాడు. తరువాత అబ్రాహాము విశ్వాసము విధేయతలోనికి నడిపించిన విధానమును అతడు గుర్తించాడు. మరియు సత్క్రియల ద్వారా రాహాబు విశ్వాసమును వ్యక్తపరచిన విధానమును అతడు వర్ణించాడు. 2:26లో, యాకోబు ఈ సుపరిచితమైన విషయమును తెలియజేశాడు:

> ప్రాణములేని శరీరమేలాగు మృతమో ఆలాగే క్రియలు లేని విశ్వాసమును మృతము (యాకోబు 2:26).

యాకోబు ఆలోచన ప్రకారం, సరియైన ఆలోచనలను కలిగియుండుట మాత్రమే సరిపోదు. విధేయతను చూపలేని విశ్వాసము మృతమైయున్నది. అది నిజమైన రక్షింపగల విశ్వాసము కాదు.

విధేయత గల జీవితమును జీవించమని తన శ్రోతలకు ఉపదేశించిన తరువాత, క్రీస్తు అనుచరుల మధ్య జ్ఞానము మరియు సమాధానమునకు మధ్య ఉండవలసిన అనుబంధము మీద యాకోబు దృష్టిపెట్టాడు.

## జ్ఞానము మరియు సమాధానము (3:1-4:12)

4:1లో యాకోబు యొక్క ప్రశ్నను వినండి:

> మీలో యుద్ధములును పోరాటములును దేనినుండి కలుగుచున్నవి? (యాకోబు 4:1)

ఈ వచనము ఈ భాగము యొక్క మధ్యలో ప్రత్యక్షమగుచున్నప్పటికీ, అనేక విధాలుగా ఈ భాగం అంతా ఇదే ప్రశ్నతో వ్యవహరిస్తుంది.

ఈ విభాగములో, విశ్వాసుల మధ్య జ్ఞానము మరియు సమాధానమునకు సంబంధించిన మూడు ముఖ్యమైన విషయములను యాకోబు గుర్తించాడు. మొదటిగా, 3:1-12లో, యాకోబు నాలుక మీద లేక మన మాటల ఉపయోగము మీద దృష్టిపెట్టాడు.

### నాలుక (3:1-12)

3:4, 5లో యాకోబు నాలుకను ఒక ఓడ యొక్క చుక్కానితో పోల్చాడు. అతడు దీనిని ఈ విధంగా వివరించాడు:

> ఓడలను కూడ చూడుడి; అవి ఎంతో గొప్పవై పెనుగాలికి కొట్టుకొని పోబడినను, ఓడ నడుపువాని ఉద్దేశముచొప్పున మిక్కిలి చిన్నదగు చుక్కానిచేత త్రిప్పబడును. ఆలాగుననే నాలుకకూడ చిన్న అవయవమైనను బహుగా అదిరి పడును (యాకోబు 3:4-5).

6వ వచనములో, తన శ్రోతలకు ఇలా వ్రాస్తూ అతడు కొనసాగించాడు:

> నాలుక అగ్నియే, నాలుక మన అవయవములలో ఉంచబడిన పాపప్రపంచమై సర్వశరీరమునకు మాలిన్యము కలుగజేయుచు, ప్రకృతి చక్రమునకు చిచ్చుపెట్టును; అది నరకముచేత చిచ్చు పెట్టబడును (యాకోబు 3:6).

నాలుకకు ఉన్న కీడు చేయగల శక్తిని గూర్చి యాకోబు ఇచ్చిన హెచ్చరిక, సామెతలు గ్రంథములో ఉన్న బోధలను పోలియున్నది. నాలుక లేక పదములతో ముడిపడియున్న అపాయములను గూర్చి సామెతలు గ్రంథము కూడా అనేక సందర్భాలలో మాట్లాడుతుంది. వీటిని మనము సామెతలు 10:31; 11:12; 15:4; మరియు అనేక ఇతర వచనములలో చూడవచ్చు. మాటలు దేవుని ప్రజల మధ్య అనేక సమస్యలకు దారితీయగలవని యాకోబు మరియు సామెతలు రెండూ ఉద్ఘాటించాయి. ఘర్షణలను నివారించి సమాధానముతో జీవించుటకు, మనము మన నాలుకలను అదుపులో ఉంచుకోవాలి.

> మనము యాకోబు పత్రికను చదువుతూ మన మాటలను గూర్చి అతడు చెప్పు విషయములను వినినప్పుడు, "హృదయమందు నిండియుండు దానిని బట్టి నోరు మాటలాడును గదా" అని యేసు పలికిన మాటలు మనకు జ్ఞాపకము చేయబడుచున్నాయి. మరియు యాకోబు యేసు మాటలను ప్రతిబింబిస్తూ



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> సంఘమునకు హెచ్చరికలను — క్రీస్తు యొక్క రాకడ మరియు ఆయన భవిష్యత్ రాకడను గూర్చిన ఎదురుచూపులో మనము జీవించవలసిన విధానమును — ఇచ్చునప్పుడు ఒక విధంగా మన మాటల మీద దృష్టిపెట్టుట ద్వారా మన హృదయములను సమీక్షించుకోవాలని యాకోబు చెబుతున్నాడు. మరొక మాటలో, ఒక వ్యక్తి యొక్క మాటలను, లేక మాటలకు పర్యాయపదమైన నాలుకను ఆ వ్యక్తి యొక్క నైతిక అస్థిత్వమునకు పరిమాణముగా చూస్తున్నాడు. అది ఉష్ణోగ్రతను తెలియజేస్తుంది — మరొక మాటలో — ఒకని హృదయము యొక్క ఉష్ణోగ్రతను తెలియజేస్తుంది. కాబట్టి, "హృదయమందు నిండియుండు దానిని బట్టి నోరు మాటలాడును గదా" అని యేసు చెప్పు విధముగానే, నాలుకకు కళ్లెము వేయవలెనని మరియు ఒకే నోటిలో నుండి ఆశీర్వాదములు మరియు శాపములు వెలువడకూడదని యాకోబు చెప్పునప్పుడు, మన హృదయములు దేవునికి సంపూర్ణముగా సమర్పణ కలిగియుండాలని అతడు చెబుతున్నాడు. మనము ద్విమనస్కులమైయుండకూడదు, కాని విశ్వాసముతో క్రీస్తు బోధను పట్టుకొనియుండువారిగా ఉండాలి, మరియు అలా చేయునప్పుడు, మన మాటలు మన సహోదరులను మరియు సహోదరీలను శపించుటకు బదులుగా వారిని దీవించాలి.
>
> — డా. బ్రాండన్ డి. క్రో

జ్ఞానము మరియు సమాధానములోని రెండవ విషయము, రెండు రకముల జ్ఞానమునకు సంబంధించినదైయున్నది. దీనిని మనము 3:13-18లో చూస్తాము.

### రెండు రకముల జ్ఞానము (3:13-18)

యాకోబు 3:14-17లో మనము ఈ మాటలను చదువుతాము:

> అయితే మీ హృదయములలో సహింపనలవికాని మత్సరమును వివాదమును ఉంచుకొనినవారైతే... ఈ జ్ఞానము పైనుండి దిగివచ్చునదికాక భూసంబంధమైనదియు ప్రకృతి సంబంధమైనదియు దయ్యముల జ్ఞానము వంటిదియునై యున్నది... అయితే పైనుండివచ్చు జ్ఞానము మొట్టమొదట పవిత్రమైనది, తరువాత సమాధానకరమైనది, మృదువైనది, సులభముగా లోబడునది, కనికరముతోను మంచి ఫలములతోను నిండుకొనినది, పక్షపాతమైనను వేషధారణయైనను లేనిదియునైయున్నది (యాకోబు 3:14-17).

ఇక్కడ మనము చూస్తునట్లు, జ్ఞానము మరియు సమాధానమునకు మధ్య ఉన్న అనుబంధమును వివరించుటకు, యాకోబు భూసంబంధమైన, లేక దయ్యపు జ్ఞానము మరియు పైనుండి వచ్చు జ్ఞానముకు మధ్య వ్యత్యాసమును చూపాడు. భూసంబంధమైన జ్ఞానము ఘోరమైన ఈర్ష్య

మరియు స్వార్థమునకు దారి తీస్తుంది. అయితే దేవుని యొద్ద నుండి వచ్చు జ్ఞానము క్రైస్తవ సమాజములో సమాధానమును కలిగిస్తుంది.

అతని పాఠకులు వివాదములు మరియు గొడవలకు దూరముగా ఉండాలని యాకోబు పిలుపునిచ్చాడు. మనము మన స్వార్థపు వాంఛలను పట్టుకొనియుండునప్పుడు మన మధ్య సమాధానము ఉండదని అతడు వివరించాడు. భూసంబంధమైన జ్ఞానము "అల్లరియు ప్రతి నీచకార్యము"నకు నడిపించునని అతడు బోధించాడు. కాబట్టి, పైనుండి వచ్చు జ్ఞానము మీద ఆధారపడమని యాకోబు తన శ్రోతలను హెచ్చరించాడు. మనము ఇలా చేసినప్పుడు, సమాధానమును పొందుకుంటాము. 3:18లో యాకోబు వ్రాస్తునట్లు:

> నీతిఫలము సమాధానము చేయువారికి సమాధానమందు విత్తబడును (యాకోబు 3:18).

4:1-12లో ఉన్న ఈ భాగములోని మూడవ విషయము క్రీస్తు అనుచరులు అనుభవించు అంతర్గత కలహమునకు అనుబంధములో జ్ఞానము మరియు సమాధానమును చూస్తుంది.

### అంతర్గత కలహము (4:1-2)

క్రైస్తవుల మధ్య కలహమునకు కారణము స్వార్థపు వాంఛలు, తప్పుడు ఉద్దేశములు, మరియు మన మధ్య ఉన్న అసంతృప్తి అయ్యున్నదని యాకోబు సూచించాడు. యాకోబు అభిప్రాయము ప్రకారం, శ్రోతలలో ఉన్న దుష్ట అభిలాషలు క్రైస్తవ సమాజమునకు ఘోరమైన హానిని కలిగించాయి. వారి కోరికలు వారిని ఏలుబడి చేశాయి. ఈ కారణము చేత, వారు జగడమాడుచున్నారు, పొరుగువాని వాటిని ఆశించుచున్నారు మరియు ఒకరినొకరు నాశనము చేసుకొనుచున్నారు. కాబట్టి, సమాధానము కొరకు వారు ఏమి చెయ్యాలో యాకోబు వారికి ఖండితముగా తెలియజేశాడు. 4:7-10లో, యాకోబు ఇలా సెలవిచ్చాడు:

> కాబట్టి దేవునికి లోబడియుండుడి... దేవునియొద్దకు రండి, అప్పుడాయన మీయొద్దకు వచ్చును... ప్రభువు దృష్టికి మిమ్మును మీరు తగ్గించుకొనుడి. అప్పుడాయన మిమ్మును హెచ్చించును (యాకోబు 4:7-10).

తగ్గింపుతో దేవునికి సమర్పించుకొనుట ద్వారా మాత్రమే వారి మధ్య వివాదములు మరియు కలహములకు ముగింపు కలిగి వారు ఒకరితో ఒకరు సమాధానము కలిగియుండగలుగుతారు.

ఇప్పుడు, జ్ఞానము మరియు భవిష్యత్తు మధ్య ఉన్న అనుబంధమును చూద్దాము.

## జ్ఞానము మరియు భవిష్యత్తు (4:13-5:12)

జ్ఞానము మరియు భవిష్యత్తును గూర్చి యాకోబు యొక్క సంభాషణను మూడు భాగములుగా విభాగించవచ్చు. మొదటి భాగము 4:13-17లో ఉన్నది మరియు దేవుడు నియంత్రణలో లేడు అన్నట్లు భవిష్యత్తును గూర్చి ప్రణాళికలను రూపించువారిని గూర్చి చర్చిస్తుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## ప్రణాళికలు రూపించుట (4:13-17)

యాకోబు శ్రోతలలో అనేక మంది తమ సొంత భవిష్యత్తులను నిర్ధారించుకొనుటకు ప్రయత్నించుచుండిరి అని ఈ వచనములు సూచిస్తాయి. వారు ఐశ్వర్యమును కూడబెట్టుకొనుట మీద దృష్టినిలిపారు, మరియు వారు చేయబోవుచున్న విషయములను గూర్చి మరియు వెళ్లబోవుచున్న స్థలములను గూర్చి ప్రగల్భాలు పలికారు. దీనికి స్పందనగా, వారి జీవితములు అశాశ్వతమైనవి అని యాకోబు వారికి జ్ఞాపకము చేశాడు. వారి భవిష్యత్తు వారి కొరకు దాచిపెట్టియుంచిన విషయములను తెలుసుకొనుట వారికి సాధ్యము కాదు. 4:15, 16లో యాకోబు చెప్పు మాటలను వినండి:

> కనుక ప్రభువు చిత్తమైతే మనము బ్రదికియుండి ఇది అది చేతమని చెప్పుకొనవలెను. ఇప్పుడైతే మీరు మీ డంబములయందు అతిశయపడుచున్నారు. ఇట్టి అతిశయమంతయు చెడ్డది (యాకోబు 4:15-16).

కేవలం దేవుడు మాత్రమే భవిష్యత్తును నియంత్రించగలడు మరియు జ్ఞానులు ఈ విషయమును గుర్తిస్తారు.

ఈ విభాగము యొక్క రెండవ భాగములో, భిన్నమైన విధముగా యాకోబు జ్ఞానము మరియు భవిష్యత్తు మీద దృష్టిపెట్టాడు. 5:1-6లో, రాబోవుచున్న తీర్పు దినము దృష్ట్యా ఐశ్వర్యమును కూడబెట్టుకొనుటకు విరోధముగా అతడు హెచ్చరించాడు.

## ఐశ్వర్యమును కూడబెట్టుకొనుట (5:1-6)

అనేక చోట్ల పేదలతో వ్యవహరించబడిన విధానమును గూర్చి యాకోబు సుదీర్ఘముగా చర్చించాడు. సామాన్యులను దోచుకొనుటకు ప్రయత్నించిన ధనికులను అతడు తరచుగా ఖండించాడు. ఈ వచనములలో, పేదలను పణంగా పెట్టు ఐశ్వర్యమును కూడబెట్టుకున్న ధనికులను యాకోబు కఠినముగా హెచ్చరించాడు. మరియు అలా చేయుట వలన వారు అతిత్వరలో శ్రమపడతారని అతడు తెలియజేశాడు. 5:3లో అతడు వ్రాస్తున్నట్లు:

> మీ బంగారమును మీ వెండియు తుప్పుపట్టినవి; వాటి తుప్పు మీమీద సాక్ష్యముగా ఉండి అగ్నివలె మీ శరీరములను తినివేయును; అంత్యదినములయందు ధనము కూర్చుకొంటిరి (యాకోబు 5:3).

ఈ లేఖన భాగము సూచించుచున్నట్లు, ఇతరులను దోచుకొని ఐశ్వర్యమును సంపాదించుకొనుట కఠినమైన తీర్పును తెస్తుంది.

> ఇక్కడ యాకోబు పలికిన మాటలను వినిన యూదులకు అవి ఆశ్చర్యమును కలిగించియుండవచ్చు. ధనికులు మరియు పేదల మధ్య అనుబంధమును గూర్చి ఇశ్రాయేలులో అనేకమంది కలిగియుండిన అవగాహనను వాస్తవానికి అతడు తారుమారు చేశాడు, మరియు పేదలను ధన్యులు అని పిలుస్తు వారిని గూర్చి మాట్లాడాడు... పశ్చాత్తాపపడుటకు సిద్ధముగా ఉండమని, లేనియెడల తీర్పును

ఎదుర్కొనమని అతడు ధనికులను హెచ్చరించాడు… ఈ ప్రజలు ఐశ్వర్యమును కూడబెట్టుకొనుచున్నారు అను విషయము ఈ తీర్పునకు మూలమైయున్నది, అనగా దేవుడు మిమ్మును ఐశ్వర్యముతో దీవించునట్లయితే, దానిని మీరు మీ పొరుగువానితో పంచుకొనుట, మరియు మీ పొరుగువానిని దీవించుటకు ఉపయోగించుట దేవుని చిత్తమైయున్నది, కాని వారు ధనమును తమ కొరకు కూడబెట్టుకొనుచుండిరి. తమ యొద్ద పని చేయువారికి తగిన విధముగా జీతమును చెల్లించకుండా వారు వారిని మోసము చేయుచున్నారు… ఐశ్వర్యము దేవుడిచ్చు వరమైయున్నది మరియు దానిని స్వప్రయోజనముల కొరకు గాక, పొరుగువాని కొరకు ఉపయోగించుట దేవుని చిత్తమైయున్నది. మరొక మాటలో, "నిన్ను వలె నీ పొరుగువానిని ప్రేమించుము" అను నియమము ద్వారా ప్రతి వ్యాపారము నడిపించబడాలి.

— రెవ. డేవిడ్ లెవీస్

5:7-12లో ఉన్న జ్ఞానము మరియు భవిష్యత్తును గూర్చి యాకోబు యొక్క చర్చలోని మూడవ భాగము, భవిష్యత్తు కొరకు దేవుడు కలిగియున్న ప్రణాళిక నెరవేర్చబడుటకు సహనముతో ఎదురుచూచుట మీద దృష్టిపెడుతుంది.

### సహనముతో వేచియుండుట (5:7-12)

జ్ఞానము కొరకు దేవుని మీద ఆధారపడియుండక ప్రణాళికలను రూపించువారిని యాకోబు విమర్శించాడు. ఐశ్వర్యమును కూడబెట్టుకొనుట ద్వారా దేవుని జ్ఞానమును నిర్లక్ష్యము చేసి పేదలను దోచుకొనువారు దేవుని తీర్పును ఎదుర్కొంటారు అని అతడు హెచ్చరించాడు. అయితే తరువాత, దేవుడు కలిగించు యుగాంతము కొరకు సహనముతో ఎదురుచూచువారిని యాకోబు ప్రోత్సహించాడు. 5:7 మరియు 8లో యాకోబు ఈ సారూప్యమును ఉపయోగిస్తున్నాడు:

> సహోదరులారా, ప్రభువు రాకడవరకు ఓపిక కలిగి యుండుడి; చూడుడి; వ్యవసాయకుడు తొలకరి వర్షమును కడవరి వర్షమును సమకూడు వరకు విలువైన భూఫలము నిమిత్తము ఓపికతో కాచుకొనుచు దానికొరకు కనిపెట్టును గదా ప్రభువురాక సమీపించుచున్నది గనుక మీరును ఓపిక కలిగియుండుడి, మీ హృదయములను స్థిరపరచుకొనుడి (యాకోబు 5:7-8).

మనము ఇంతకు ముందే చూసినట్లు, ఈ భాగములోని యాకోబు మాటలు కేవలం ధనికులను హెచ్చరించుట మాత్రమే చేయలేదు. అవి పేదలను మరియు అణగద్రొక్కబడినవారిని ప్రోత్సహించాయి కూడా. యాకోబు యొక్క బలమైన గద్దింపు తీర్పు దినము రాబోవుచున్నదని తన శ్రోతలకు జ్ఞాపకము చేసింది. మరియు ఆ సమయమందు, నమ్మకముగా దేవుని మీద ఆధారపడినవారు ప్రతిఫలమును పొందుతారు. ఈ విధంగా, దైవికమైన జ్ఞానములో కొనసాగమని, విశ్వాసమును వ్యక్తపరచుచు

జీవించమని, భవిష్యత్తు కొరకు దేవుడు కలిగియున్న అంతిమ ప్రణాళికను దృష్టిలో ఉంచుకొని దేవునికి విధేయులై జీవించమని అతడు నమ్మకమైన వారిని ప్రోత్సహించాడు.

జ్ఞానము ఆనందము, విధేయత, సమాధానము మరియు భవిష్యత్తుతో ఎలా ముడిపడియున్నదో తన శ్రోతలకు వివరించిన తరువాత, యాకోబు పత్రిక జ్ఞానము మరియు ప్రార్థన అను క్లుప్త అభ్యాసిక అనువర్తనతో ముగుస్తుంది.

## జ్ఞానము మరియు ప్రార్థన (5:13-18)

యాకోబు శ్రోతలు అనేక సమస్యలను ఎదుర్కొనుచుండిరి. వారు తమ స్వగృహముల నుండి చెదిరిపోయారు. ధనికులు పేదలను దోచుకొనుచున్నారు. వారు వాదనలు చేస్తూ ఒకరినొకరు గాయపరచుకొనుచున్నారు. అనేకమంది తమ శరీర అభిలాషలతో నియంత్రించబడుచున్నారు. మరియు తమ విశ్వాసమునకు తగిన విధముగా జీవించుటను అనేకమంది కఠినముగా భావించుచున్నారు. కాబట్టి, ఈ చివరి భాగములో, వారు ఈ సమస్యలను ఎదుర్కొనుచుండగా క్రైస్తవ సమాజములో ఏమి చేయాలో యాకోబు వారికి బోధించాడు. పత్రిక యొక్క ఆరంభములో అతడు బోధించిన విషయములకు పోలిన విధముగానే, ఇక్కడ తమను తాము ప్రార్థనకు అంకితము చేసుకొనమని యాకోబు వారిని ఉపదేశించాడు. ఇబ్బందులు లేక ఆనంద సమయములలో, రోగమును ఎదుర్కొనుచున్న సమయములో, వ్యక్తిగత పాపము వలన రోగము కలిగిన సమయములో కూడా, జ్ఞానముగలవారు ప్రార్థిస్తారు. 5:13 మరియు 14లో యాకోబు తన పాఠకులకు సెలవిచ్చిన మాటలను వినండి:

> మీలో ఎవనికైనను శ్రమ సంభవించెనా? అతడు ప్రార్థనచేయవలెను; ఎవనికైనను సంతోషము కలిగెనా? అతడు కీర్తనలు పాడవలెను. మీలో ఎవడైనను రోగియైయున్నాడా? అతడు సంఘపు పెద్దలను పిలిపింపవలెను; వారు ప్రభువు నామమున అతనికి నూనె రాచి అతనికొరకు ప్రార్థనచేయవలెను (యాకోబు 5:13-14).

స్పష్టముగా, అన్ని వేళలయందు జ్ఞానము కొరకు తన శ్రోతలు దేవుని ఆశ్రయించాలని యాకోబు ఆశించాడు. దీనికి కారణము 16వ వచనములో స్పష్టమవుతుంది, అక్కడ యాకోబు ఇలా వ్రాస్తున్నాడు:

> నీతిమంతుని విజ్ఞాపన మనఃపూర్వకమైనదై బహు బలముగలదై యుండును (యాకోబు 5:16).

శ్రమల మధ్య సహనముగా ఉండమని మరియు ప్రార్థించమని పిలుపునిస్తూ పత్రిక యొక్క ముఖ్య భాగమును ముగించిన తరువాత, యాకోబు తన పత్రికను ఒక క్లుప్త బోధనతో ముగించాడు.

## ముగింపు బోధన (5:19-20)

5:19 మరియు 20లో, ఒకరినొకరు బలపరచుకొనమని, సత్యము నుండి తప్పిపోయినవారిని తిరిగి తీసుకొని రమ్మని యాకోబు తన శ్రోతలను కోరాడు. విశ్వాస సమాజములో సహోదరి



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

సహోదరులుగా నిజముగా రక్షించు విశ్వాసములోనికి ప్రజలను తిరిగి నడిపించు బాధ్యత మరియు ధన్యత వారికి ఇవ్వబడింది అని అతడు జ్ఞాపకము చేశాడు.

## ముగింపు

ఈ యాకోబు పత్రిక పరిచయంలో, మనము పత్రిక యొక్క నేపథ్యమును చూశాము, రచయితను, శ్రోతలను మరియు రచనా సందర్భమును గుర్తించాము. మనము పత్రిక యొక్క నిర్మాణము మరియు విషయములను విశదీకరించి, శ్రమల ద్వారా నిరుత్సాహమును ఎదుర్కొనుచున్న విశ్వాసులకు ఆనందము, విధేయత, సమాధానము, భవిష్యత్తు మరియు ప్రార్థన ద్వారా ఇది క్రొత్త నిబంధన జ్ఞాన గ్రంథముగా ఎలా పని చేస్తుందో చూశాము.

వారు శ్రమల యందు ఆనందించుటకుగాను జ్ఞానము కొరకు దేవునిని వెదకవలెనని యాకోబు పత్రిక మొదటి శతాబ్దపు క్రైస్తవులను సవాల్ చేసింది. అవును, నీవు మరియు నేను యాకోబు యొక్క వాస్తవిక శ్రోతల కంటే భిన్నమైన పరిస్థితుల మధ్య నివసించుచున్నాము. అయితే మనము కూడా శ్రమలను ఎదుర్కొంటాము, మరియు ఆ శ్రమలను ఎదుర్కొనుటకు దేవుని జ్ఞానము మనకు అవసరమైయున్నది. యాకోబు యొక్క మొదటి శ్రోతల వలెనే, దేవుని జ్ఞానము ద్వారా కలుగు మహానందము మనకు కూడా అవసరమైయున్నది. ఈ పాఠంలో మనము ఈ పత్రికలో ఉన్న విషయములను మాత్రమే చూసినప్పటికీ, ఒక విషయము మాత్రం మనము గుర్తుంచుకోవాలి: యాకోబు పత్రిక అన్ని యుగములలో జ్ఞానయుక్తమైన జీవనమును గడుపుటకు మార్గమును అందిస్తుంది. మరియు మనము ఎలాంటి శ్రమలను లేక కష్టములను అనుభవించినను, ఈ పత్రికను మన జీవితములకు ఎంత ఎక్కువగా అనువర్తించుకోగలిగితే, అంత ఎక్కువగా దేవుడు తన ప్రజలకు ఇచ్చు మహానందమను ఆశీర్వాదమును మనము పొందుకోగలుగుతాము.